# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 22, మే 2024 | 16 పేజీలు


ఈ నెల 27న ఎమ్మెల్సీ పోలింగ్

జిల్లాలో మొత్తం 10,299 మంది ఓటర్లు

ములుగు జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు

ములుగు జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి




## ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

ములుగు, ప్రభాతవార్త :

ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి మంగళవారం




- రాత్రుళ్లు భారీగా ఇసుక తవ్వకాలు
- నిబంధనలకు పాతరేసి రూ.కోట్లు కొల్లగొడుతున్న వైనం
- లిక్కర్‌ను మించిన ఇసుక మాఫియా
- కాసులకు కక్కుర్తి పడి నిద్ర నటిస్తున్న నిఘా వ్యవస్థ!

# బరి తెగింపు..!

ఏజెన్సీ చట్టాలకు తూట్లు

అడుగంటుతున్న భూగర్భ జలాలు

ప్రకృతికి విరుద్ధమైన తవ్వకాలు

ప్రజా జీవితాలతో చెలగాటం

ములుగు క్రైం, ప్రభాతవార్త :

ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ ఇసుక మాఫియా బరితెగిస్తోంది..నిబంధనలకు పాతరేసి టిప్పర్లు, ప్రొక్లైనర్‌లు వంటి భారీ వాహనాలతో అక్రమంగా ఇసుకను తోడేస్తూ రూ.కోట్లు కొల్లగొడుతున్నారు అక్రమ వ్యాపారులు. రాత్రిళ్లు గోదావరిలో ఇసుకను పెద్ద ఎత్తున తరలిస్తూ తెల్లవారిన తర్వాత రవాణాకు ఉపయోగించిన భారీ వాహనాలను పాలాయిగూడెం వద్ద ఓ ఖాళీ స్థలంలో ఉంచుతున్నారు. ఆ టిప్పర్ లారీలలో కొన్నింటికి నెంబర్ ప్లేట్లు కూడా లేవు.. అయినా వాటిని ఆపగలిగే దమ్మూ ధైర్యం అధికారుల్లో కనిపించడం లేదు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన నిఘా వ్యవస్థలు కాసులకు కక్కుర్తి పడి నిద్ర నటిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసినా స్పందించే స్థితిలో ఆయా శాఖలు లేవనే విమర్శలు ఉన్నాయి. లిక్కర్‌ను మించి ఇసుక మాఫియా తన ఆగడాలు కొనసాగిస్తోంది. ప్రకృతికి విరుద్ధంగా విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు కొనసాగి స్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటు తున్నాయి. తద్వారా నీటి కొరత ఏర్పడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మంగపేట మండల ప్రాంతంలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంది. నిబంధ నలకు ఎంత మాత్రం పట్టించుకోకుండా బరితెగించి కోట్ల రూపాయలు విలువైన ఇసుకను రాత్రి సమయంలో పెద్ద ఎత్తున తరలిస్తోంది. ఏటూరునాగారం, మణుగూరు ప్రధాన రహదారి పక్కనే ఉన్న చుంచుపల్లి వారిలో చీకటి పడితే చాలు భారీ వాహనాలు ప్రొక్లైనర్లతో నిర్భయంగా పెద్ద ఎత్తున ఇసుక తోడేస్తున్నారు. ఆయా ఇసుక టిప్పర్లు



# పట్టభద్రులు పట్టం కట్టేదెవరికో...?



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఈ నెల 27న జరుగనున్న నేపథ్యంలో మూడు ఉమ్మడి జిల్లాలకు చెందిన పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టనున్నారో అన్న చర్చ తీవ్రంగా జరుగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న భరిలో ఉండగా బిఆర్ఎస్ పార్టీ నుండి ఏనుగుల రాకేష్‌రెడ్డి బిజెపి నుండి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిలు మూడు ఉమ్మడి జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు వారం రోజుల

మూడు పార్టీల అభ్యర్థులు విస్తృత ప్రచారం

తీన్మార్ మల్లన్నవైపే మొగ్గు చూపనున్నారా..?

గడువు ఉండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికను సవాలుగా తీసుకుంది. మూడు ఉమ్మడి జిల్లాల అధికార పార్టీ ఎమ్మెల్యేలు, తమ తమ నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీలను వేసి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారంలో దూకుడు పెంచారు. ఓరుగల్లు జిల్లాకు చెందిన గతంలో బిజెపి పార్టీలో ఉంటూ ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్‌లో చేరిన ఏనుగు రాకేష్‌రెడ్డికి బిఆర్ఎస్ అభ్యర్థిగా అదిష్టానం దింపగా ఏనుగు రాకేష్‌రెడ్డి సైతం తనదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాగా ప్రస్తుతం కేంద్రంలో




2లో..


# ఆర్ అండ్ బీ లో అవినీతి తిమింగలం ?


2లో..




- ములుగులో పాతుకుపోయిన అధికారి
- బినామీ కాంట్రాక్టర్లతో నాసిరకం పనులు
- అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న వైనం
- కోట్లకు పడగలెత్తిన ఓ ఇంజనీరింగ్ అధికారి
- నేనే రాజు నేనే మంత్రి అనేలా వ్యవహరిస్తున్నారు

ములుగు, ప్రభాతవార్త :




# ఆర్అండ్‌బి లో అవినీతి తిమింగలం ?

**మొదటి పేజి తరువాయి :**

<u>ములుగు, ప్రభాతవార్త :</u>

ములుగు జిల్లాలోని రోడ్లు మరియు భవన నిర్మాణ శాఖలో ఓ అవినీతి తిమింగళం రాజ్యమేలుతుంది. నేనే రాజు నేనే మంత్రిగా ఆయన వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది. తాను పనిచేస్తున్న శాఖలోనే కొంత మంది కింది స్థాయి ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు ఆయన వ్యవహార శైలి పట్ల తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఏఈ స్థాయి నుండి ములుగు ప్రాంతంలో ఉంటూ పదోన్నతులు పొందిన ఆ అధికారి అక్రమార్జనే ధ్యేయం పనిచేస్తుండటంతో ఆయన తీరు పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఇంజనీరింగ్ అధికారి అయినప్పటికీ బినామీ కాంట్రాక్టరుగా వ్యవహరిస్తు కొంత మంది బినామీలతో పనులు చేయించి బిల్లులు కాజేస్తున్నాడనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఆయన ములుగు ఏరియాలో విధుల్లో చేరినప్పటి నుండి వందల కోట్లా రూపాయల పనులు జరుగగా పనుల నాణ్యతను పట్టించుకోక పోగా ఆయనకు ఇచ్చే పర్సేంటేజీలు ఇస్తే ఆ బిల్లుల రికార్డు అయి చెల్లింపులు జరుగుతాయి. లేనట్లయితే నానా కొర్రీలు పెట్టి బిల్లులు చెల్లింపులో నానా అవస్థలు పెడుతాడు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వచ్చిందంటే ఇక ఆయనకు కాసుల పంట పండినట్లే, మట్టి పోసి తూతూ మంత్రంగా పనులు చేపట్టి నిధులు కాజేస్తాడని పలువురు బాహాటంగా పేర్కొంటున్నారు. ఆయన వ్యవహారంపై పూర్తి వివరాలలోకి వెళితే.., తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ములుగు ప్రాంతంలో రోడ్లు భవనాలు శాఖలో ఇంజనీరింగ్ అధికారిగా విధుల్లో చేరిన సదరు అధికారి ములుగులో గత పదేళ్లుగా పాతుకుపోయారు. ఆ శాఖలో తాను ఆడిందే ఆట పాడిందే పాటగా నేనే రాజు, నేనే మంత్రిగా వ్యవహరిస్తున్నారు. తన పరిధిలో తాను చెప్పినట్లు వినే కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తు వారు చేసే పనులు నాసిరకంగా ఉన్నప్పటికీ బిల్లులు చెల్లిస్తు ప్రభుత్వ సొమ్మును పందికొక్కుల్లా తింటున్నారు. పనులు పర్యవేక్షిస్తూ ఉన్నత స్థాయిలో పనిచేస్తున్న అధికారి రోడ్లు, భవనాల నిర్మాణంలో పలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డట్లు పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికీ తాను గత పదేళ్లుగా ములుగు ప్రాంతంలోనే విధులు నిర్వర్తిస్తుండగా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల పనులు చేయగా ఇట్టి పనులకు ఆయనే అధికారిగా వ్యవహరించారు. కాంట్రాక్టర్లు పనులు ఎలా చేసినప్పటికీ (నాణ్యతా ప్రమాణాలు లేనప్పటికీ) ఆయనకు ముట్టజెప్పే ముడుపులు అప్పజెప్తే ఆ పనులు ఓకే చేస్తారు. లేకుంటే ఆ పనులు పర్యవేక్షించే ఏఈ ఎంబీ రికార్డు చేసినప్పటికీ సదరు కాంట్రాక్టరుకు డబ్బులు చెల్లించక పెండింగ్‌లో పెట్టడం ఆయన అవినీతికి నిదర్శనం, ఆయన వ్యవహార శైలితో కొంత మంది కాంట్రాక్టర్లు విసిగి వేసారి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆయన ములుగు ప్రాంతంలో విధులు నిర్వర్తించినప్పటి నుండి సుమారు ఐదు సార్లు మేడారం జాతరలో కోట్లాది రూపాయల పనులు ఆయన పర్యవేక్షణలోనే జరిగాయి. మేడారం జాతరల్లో జరిగిన పనుల్లో ఆయన కనుసన్నల్లో ఎన్నో అక్రమాలు జరిగినట్లు పలువురు పేర్కొంటున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించనప్పటికీ ఆయనకు ఇచ్చే పర్సేంటేజీలు ఇస్తే పనులు రికార్డు అయి కాంట్రాక్టరుకు చెల్లింపులు జరుగుతాయి. తాను పనిచేస్తున్న శాఖలోనే కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయి.

# బరి తెగింపు....!!

**ములుగు క్రైం, ప్రభాతవార్త :**

రూపాయలు విలువైన ఇసుకను రాత్రి సమయంలో పెద్ద ఎత్తున తరలిస్తోంది. ఏటూరునాగారం, మణుగూరు ప్రధాన రహదారి పక్కనే ఉన్న చుంచుపల్లి వారిలో చీకటి పడితే చాలు భారీ వాహనాలు ప్రొక్లైనర్లతో నిర్భయంగా పెద్ద ఎత్తున ఇసుక తోడేస్తున్నారు. ఆయా ఇసుక టిప్పర్లు తెల్లవారులు ఇసుకను తీసుకొచ్చి రహదారి పక్కనే పెద్ద పెద్ద ఇసుక రాశులను పోసి ఉంచుతున్నారు. ఆ తర్వాత ఆ ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ఈ తతంగంపై కొందరు గిరిజన సంఘాల వారు మైనింగ్ శాఖతో సహా ఇతర నిఘా వ్యవస్థలను ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయా సంఘాలు ఆరోపిస్తున్నాయి. కొందరు అవినీతి అధికారులు కాసులకు కక్కుర్తి పడి కంచే చేనును మేసిన చందంగా అక్రమార్కులకు పరోక్షంగా అండదండలు అందిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రాంతానికి చెందిన ఒక కాంట్రాక్టర్ అధికారులకు లంచాల్సి ఇచ్చి అక్రమ ఇసుక రవాణాలో అత్యంత అనుభవం గడిచిన వాడిగా పేరు ఉంది. ప్రభుత్వం ఏదున్న కాసులతో ఎవరినైనా కట్టిపడేసే నేర్పరి ఆ కాంట్రాక్టరన. ఇప్పుడు కూడా అతను కాసులతోనే నిఘా వ్యవస్థలను కట్టిపడేసారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. చంచుపల్లి క్వారీ నుంచి పెద్ద ఎత్తున ఇసుకను తోడి



రాశులుగా పోసి ఉంచుతున్న ప్రాంతాలను కనీసం ఆయా శాఖలు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇసుక మాఫియాకు ఎంత ధైర్యం ఉంటే కనీసం టిప్పర్ లారీలకు నెంబర్ ప్లేట్లు కూడా లేకుండా తిప్పగలుగుతారో అర్థం చేసుకోవచ్చు.

**- ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు -**

ఆదివాసీలకు ఆర్థిక అభివృద్ధి కోసం, స్వయం నిర్ణయ అధికారం కోసం ఏర్పడిన పైసా చట్టాన్ని చుంచుపల్లి ఇసుక క్యారీల రైజింగ్ కాంట్రాక్టర్ తూట్లు పొడుస్తున్నారు.ఈ పేసా చట్టంలో చిన్న తరహా ఖనిజాలపై ఆదివాసీలకు హక్కు కల్పించడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం అయితే గ్రామంలో ఏర్పడిన సొసైటీ ఎంత ఇసుక తీయాలి..?ఏ సమయం లోపు తీయాలి..? ఇలా అన్నీ ఈ గ్రామ సభలోనే నిర్ణయిస్తారు. ప్రభుత్వం ఇసుకపాలసి నిబంధనల ప్రకారం చుంచుపల్లి ఇసుక క్వారీ మంజూరు చేసింది. పీసా చట్టం ప్రకారం గోదావరిలో ఇసుకను సొసైటీ సభ్యుల ద్వారా తవ్వకాలు జరిపి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలించి ఒక స్టాక్ పాయింట్‌లో నిల్వ చేయాలి. కానీ చుంచుపల్లి ఇసుక క్వారీ నిర్వహణలో పెసా చట్టాలకు తూట్లు పొడిచిన గుత్తేదారు ఆదివాసీల ఆర్థిక అభివృద్ధికి గండికొట్టి, తాను



మాత్రం కోట్ల రూపాయల కరెన్సీ కట్టలు మూటగట్టే పనిలో ఉన్నాడనే ఆరోపణలు ఆదివాసి సంఘాల్లో వెల్లువెత్తుతున్నాయి.

**-పాలాయిగూడెం గ్రామంలో నిలిపి ఉంచిన టిప్పర్ లారీలు ఎవరివి...?**

గడిచిన రెండు నెలలుగా మంగపేట మండలం పాలాయిగూడెం గ్రామ శివారులో సుమారు 20 టిప్పర్ లారీలు నిలిచి ఉంటున్నాయి. రోజుల తరబడి ఇక్కడ నిలిపి ఉంచుతున్న కొన్ని లారీలకు నెంబర్‌ప్లేట్లు కూడా లేవు. స్థానికంగా సేకరించిన సమాచారం ప్రకారం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ చుంచుపల్లి ఇసుకక్వారీలో రాత్రిపూట ఇసుక తరలింపుకు ఉపయోగించిన టిప్పర్ లారీలు తెల్లవారేసరికి ఏటూరునాగారం మణుగూరు ప్రధాన రహదారి, పక్కన ఖాళీ స్థలంలో నిలిపి ఉంచుతున్నారు. పాలాయిగూడెం గ్రామ రహదారిపై యంత్రాలు 24గంటలు కూడా గోదావరి మద్యలోనే ఉంటున్నాయంటే ఈ రైసింగ్ కాంట్రాక్టర్ దందా ఏ విధంగా ఉందో తెలుస్తోంది. పాలాయిగూడెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఈ అక్రమ లారీల నిలుపుదల వ్యవహారంపై ఉన్నతాధికారులు గత రెండు నెలలుగా దృష్టి పెట్టకపోవడం ఏమిటని అధికారులకు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ టిప్పర్ లారీలపై దృష్టి సారిస్తే లారీల గుట్టురట్టయ్యే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.

**- గోవర్ధనగిరిని తలపిస్తున్న ఇసుకరాసులు -**

మంగపేట మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు భారీగానే జరుగుతున్నాయనే దానికి చుంచుపల్లి ఇసుక క్వారీనే సజీవ సాక్ష్యం.చుంచుపల్లి ఇసుక క్వారీలో అక్రమ ఇసుక తవ్వకాలు కొండంత ఉంటే టిఎండిసి అధికారులు ఇసుక మాఫియాన్ని కట్టడి చేసేందుకు చేపడుతున్న చర్యలు శూన్యమని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. గోదావరిఒడ్డును తవ్వి గ్రావెల్‌తో రహదారి వేసి, భారీ యంత్రాలు, టిప్పర్ లారీలు గోదావరిలోకి వెళ్లేలా మార్గం ఏర్పాటు చేశారు. కేజీఎఫ్ సినిమాను తపించేలా గోదావరిలో ఉన్న ఇసుకను రోజుల వ్యవదిలోనే అర్ధరాత్రి పూట తవ్వేశారు. వాల్టా చట్టాల నిబందనలకు విరుద్ధంగా ఐదు మీటర్ల లోతు వరకు ఇసుకను తవ్వేస్తూ, సరిహద్దులు దాటిస్తున్నారు. ఈ ర్యాంపు చుట్టు పక్కల గోదావరి వరదలకు ప్రతి సంవత్సరం ఒడ్డు కోతకు గురవుతుంది. గోదావరి ఒడ్డుని తవ్వి అక్రమంగా ర్యాంపు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పర్యావరణానికి పెనుముప్పులా మారి గోవర్ధనుడు అక్రమంగా భారీ యంత్రాలతో నిర్వహిస్తున్న ఇసుక దందాపై టిఎస్‌ఎండిసి పిఓ,ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



# పట్టభద్రులు పట్టం కట్టేదెవరికో...?

**మొదటి పేజి తరువాయి :**

గతంలో బిజెపి పార్టీలో ఉంటూ ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్‌లో చేరిన ఏనుగు రాకేష్‌రెడ్డికి బిఆర్ఎస్ అభ్యర్థిగా అదిష్టానం దింపగా ఏనుగు రాకేష్‌రెడ్డి సైతం తనదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాగా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నుండి గతంలోనే బరిలో దింపిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మళ్లీ అభ్యర్థిగా బిజెపి అదిష్టానం దింపడంతో ప్రేమేందర్‌రెడ్డి సైతం తన గెలుపు కోసం కమలం పార్టీ క్యాడర్‌తో ప్రచార హోరును పెంచారు. విద్యావంతులైన పట్టభద్రులు అధికార కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారా లేకా బిఆర్ఎస్, కమలం పార్టీల అభ్యర్థిల వైపు మొగ్గు చూపుతారా లేక మూడు పార్టీలను కాదని స్వతంత్య భరిలో దిగిన వారికి పట్టం కట్టనున్నారా ఈ నెల 27 తర్వాత తెలియాల్సి ఉంది.

**-తీన్మార్ మల్లన్న వైపే మొగ్గు....**

కాగా అసెంబ్లీ అధికార కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో దిగిన తీన్మార్ మల్లన్న గతంలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి బరిలో దిగిన పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పోటి పడి స్వాతంత్ర్య అభ్యర్థిగా స్వల్ప మెజార్టీతో ఓటమి పాలైన విషయం విధితమే. కాగా ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉండటమే కాకుండా ప్రజా సంఘాలు జర్నలిస్టులు, బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంఘాలు సైతం మల్లన్నకు మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. కాగా మిగతా వారు ఓసి కావడం తీన్మార్ మల్లన్న బీసీ కావడం కలిసొచ్చే అవకాశం ఉండటం రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో అవినీతిని ఎండగట్టడం పలుమార్లు అరెస్టు అయి జైలుకు వెళ్లడం నాటి సీఎం కేసిఆర్‌ను, కేటిఆర్‌ను, హరీష్, కవితలు చేసిన అవినీతిపై ప్రశ్నించే గొంతుక కావడం, బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడం తీన్మార్ మల్లన్నకు కలిసొచ్చే అవకాశాలు ఉన్నాయని బాహాటంగా చర్చ జరుగుతుంది. మూడు జిల్లాల పట్టభద్రులు ఎవరికి పట్టం కడుతారో వేచి చూడాల్సిందే.

## మాల ధారణతో చెడు
# వ్యసనాలకు దూరం

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

హనుమాన్ మాలధారణతో చెడు వ్యసనాలు దూరం అవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదచార్యులు అన్నారు. మంగళవారం పట్టణంలోని మారుతి నగర్ లో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏకాదశ దివస మాల ధారణ కార్యక్రమం నిర్వహించారు. సుమారు మూడు వందల మంది స్వాములు హనుమాన్ మాల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదచార్యులు మాట్లాడుతూ.... హనుమాన్ మాల ధారణ వేసుకోవడం వల్ల చెడు వ్యసనాలు దూరం అయి సన్మార్గంలో పయనించే వీలుంటుందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు బాచీ, కార్యక్రమ కమిటి సభ్యులు అయిలన్న, రాజేందర్, మహేందర్, లక్ష్మణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో రాజీవ్ గాంధీ
# వర్ధంతి వేడుకలు

<u>కమలాపూర్, ప్రభాత వార్త:</u>

కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్‌స్టాండ్ కూడలి వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... దేశంలో ఐటి విప్లవాన్ని తెచ్చి ప్రపంచంలోనే పదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశంగా నిలిపిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రాజీవ్ గాంధీ 1986 లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతటా విస్తరించే ప్రయత్నం చేశారని అన్నారు. ఇందులో భాగంగా జవహార్ నవోదయ విద్యాలయాలను స్థాపించారని, రాజీవ్ గాంధీ సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారని, దేశంలో కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చారని అన్నారు. సూపర్ కంప్యూటర్ల రూపకల్పనకు ప్రోత్సహాన్ని అందించారని, దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేసేందుకు ప్రయత్నించారని అన్నారు. ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పోడేటి బిక్షపతి, పుల్లూరి శ్రీనివాస రావు, జనగాని శివకృష్ణ, చెరుపల్లి రామచందర్, ఆడెపు శ్రీకాంత్, కొండ రమేష్, బాలపూరి కనక రత్నం, పరశురాములు, తాటిపాముల రాములు, రమణా రెడ్డి, వైనాల సాం బయ్య, వంటకాల రాజిరెడ్డి, గంధసిరి బిక్షపతి, పుల్ల శోభన్, శనిగరపు రమేష్, మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల గోడును మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమెల్సీ ఎన్నికల్లో బుద్ది

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త*



నిరుద్యోగుల కోసం పాలకులను ప్రశ్నించే గోంతుకను గెలిపించాలని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూనాయక్ వాట్స్ప్ ద్వారా విలేకర్ల తెలియాజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నిరుద్యోగుల కోసం ప్రశ్నిస్తా అని గొప్పలు చెప్పిన తీర్మార్ మల్లన్న ఆధికారం దాహంతో ఎన్నికల భరిలో ఉన్నాడని అన్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారం లో వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్ తదితర అంశాలు మరిచినారని ఆరోపించాం ౕ.పట్టభద్రుల కోసం ఆలోచించని ప్రభుత్వం పై ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని అన్నారు.ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఏనుగుల రాకేష్రెడ్డి చట్ట సభలో పట్టా భద్రుల సమస్య పరిస్కారం కోసం పోరాటం చేస్తాడని అన్నారు.అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బైకులు దొంగిలిస్తున్న అంతర్రాష్ట్ర దొంగను పట్టుకున్న పోలీసులు

*వరంగల్ క్రైమ్, మే 21, ప్రభాతవార్త:*



ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలను నమ్మిందచి మోసపూరితంగా బైకులు దొంగతన్నాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగను వరంగల్ మట్వాడ పోలీసులు పట్టుకున్నారు. సదరు దొంగ నుండి దాదాపు రెండు లక్షల 50 వేల విలువగల యమహా ఆర్వన్5 బైక్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా సంగడిగుంటకు చెందిన చాగంటి పవన్ తిరుమలేష్ తండ్రి పేరు నరసింహారావు (26), వృత్తి కారు డ్రైవర్ అను వ్యక్తి తన 17 సంవత్సరాల వయసు నుండి జల్సాలకు అలవాటుపడి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలను నమ్మించి సుమారు 30 మందిని వారి కొత్త మోటారు సైకిల్ను చూసి అలాంటి మోటారన సైకిల్ నేను కొంటున్నానని వారిని మోసపూరితంగా నిమ్మించి ఒకసారి ట్రయిల్ చేసి చూస్తానని మోటారు సైకిళ్లను దొంగిలించుకుని వెళ్లడం అలవాటుగా మార్చుకొని పలుమార్లు జైలుకు కూడా వెళ్ళాడు. ఇదే క్రమంలో ఈ నెల 9వ తేదీన వరంగల్ ములుగు ఇండస్ట్రీయల్ ఏరియా వద్ద కామెర అరవింద్ అనే వ్యక్తిని తన ఆర్ వన్పై బైక్ సర్వీసింగ్ కొరకు రావడంతో అతడిని పరిచయం చేసుకిని నమ్మించి మాయమాటలు చెప్పి అతడి లాంటి బైకు కొంటున్నాని ట్రాయిల్ చేసి చూస్తానని చెప్పి వారి బైకును దొంగిలించుకొని వెళ్లాడు. వెంటనే బాధితుడు వరంగల్ మట్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ టి.గోపి ఆధ్వర్యంలో ఎస్సైలు మరియు క్రైమ్ టీం కలిసి సదరు దొంగను వలపన్ని పట్టుకున్నారు. అతడి నుండి మోటారు సైకిల్ను స్వాధీన పరుచుకొని జ్యూడిషియల్ రిమాండ్కు పంపించారు. మంగళవారం ఈ ఘటనపై ఇన్స్పెక్టర్ టి. గోపి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో మోసపూరితమైన దొంగతనాలు చాలా రకాలుగా జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిచయం లేని వ్యక్తులకు విలువైన వస్తువులు ఏవి ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా దొంగలు ఎంతటి వారైనా చివరకు పోలీసులకు దొరకక తప్పదని హెచ్చరించారు.

# అనుమతులు లేని ఇసుక లారీల పట్టివేత

*కాటారం, మే 21, ప్రభాతవార్త*




మహదేవపూర్ మండలం అన్నారం ఇసుక క్వారీ నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను పట్టుకున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాటారం మండలం గంగారం మూలమలుపు వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా అనుమానస్పదంగా ఉన్న లారీలను ఆపుతుండగా ఒక లారీ డ్రైవర్ బి.నెం. టి ఎస్30టి9998గల లారీని అక్కడనే వదిలిపెట్టే పారిపోయినట్లు వారు తెలిపారు. మరొక బి.నెం. టిఎస్30టిఏ2888గల లారీ డ్రైవర్నీ ఇసుక పర్మిషన్ చూపించమని అడుగగా ఇసుక పత్రాలను అతడు చూపించలేదని ఎస్సై వెల్లడించారు. సదరు డ్రైవర్లు విచారించగా గంధమల్ల మధు ఆత్మకూరి యదాద్రి భువనగిరి జిల్లా అని, లారీ యజామాని ఎం.గోవర్ధన్ హైదరాబాద్ అని తెలిపినట్లు పేర్కొన్నాడు. వారు మహదేవపూర్ మండలం అన్నారం ఇసుక క్వారీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తిని రవాణా చేస్తున్న లారీ డ్రైవర్, యజమానులపై చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# వర్గ పోరులో రాజీవ్ వర్ధంతి

## కార్యకర్తల్లో అయోమయం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



రాజీవ్ వర్ధంతి వేడుకలు వేరువేరుగా మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు వర్గాలుగా చీలి ఏర్పాటు చేసిన రాజీవ్ వర్ధంతి వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య పాల్గొని మొదట కాంగ్రెస్ పార్టీ జెండా సమీపంలో రాజీవ్ చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. రెండవసారి అంబేద్కర్ విగ్రహం ముందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజీవ్ వర్ధంతి వేడుకలు నిర్వహించడంతో మండల కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు మధ్య వర్ధంతి వేడుకలు నిర్వహించడంతో స్థానిక కార్యకర్తలు అయోమయ లోనయ్యారు.

# బెస్ట్ అవేలబుల్ చేరుటకు దరఖాస్తులు ఆహ్వానం

*భువనగిరి ప్రభాతవార్త:*

గిరిజన బాల, బాలికలకు బెస్ట్ ఆవేలబుల్ పాఠశాల నందు ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరమునకు గిరిజన బాలబాలికలకు బెస్ట్ ఆవేలబుల్ స్కూల్లో ప్రవేశించుటకు గాను 10 సీట్లు ప్రభుత్వము కేటాయించడం జరిగిందని, అందులో 3వ తరగతిలో బాల, బాలికలకు 5 సీట్లు, 5వ తరగతిలో బాల, బాలికలకు 3 సీట్లు, 8వ తరగతిలో బాల, బాలికలకు 2 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. దరఖాస్తు ఫారములు ఉచితంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, జిల్లా కలెక్టర్ కార్యాలయము రాయిగిరిలో పొంది పూర్తి చేసిన దరఖాస్తులను 2024 జూన్ 6 సాయంత్రంలోగా కార్యాలయంలో సమర్పించి రశీదు పొందగలరని కలెక్టర్ కోరారు. దరఖాస్తుతో పాటు జత పరుచవలసిన ధృవీకరణ పత్రములు కుల, ఆదాయ ధృవీకరణ పత్రము, వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000 పట్టణ ప్రాంతాల వారు రూ.2లక్షలకు మించి ఉండరాదని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతం చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్, 2 లేటెస్ట్ పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, గేజిటెడ్ అధికారి సంతకముతో జత చేయాలన్నారు. ఆసక్తి గల గిరిజన బాలుర, బాలికలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేరాలు-దారుణాలు

# జీపి ఉద్యోగం పోయిందని మనస్తాపంతో ఆత్మహత్య

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త*



జీపి ఉద్యోగం పోయిందని మనస్తాపంచెంది పురుగుల మందుతాగి మృతి చెందిన సంఘటన మండలంలోని పోగుళ్ళపల్లి గ్రామంలో సోమవారం చోటుచే సుకుంది .ఎస్సై దిలీప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గుగ్గిళ్ల నర్సయ్య(40) అనే వ్యక్తి పోగుళ్ళపల్లి గ్రామపంచాయితీలో కార్యాలయంలో కారోబార్గా విధులు నిర్వహించేవాడని,కొన్ని రోజుల క్రితం కొత్తగూడ పోలీస్ స్టేషన్లో అతని మీద కేసు నమోదయి జైల్లో ఉండి రాగా గ్రామంచాయితీ కార్యాలయంలో కారోబార్ ఉద్యోగం పోవడంతో తన భార్యా పిల్లల్ని ఎలా పోషించుకోవాలి అని మనస్థాపం చెంది బాధపడ ౕతూ,గ్రామపవచాయితీ కార్యాలయం పక్కన ఉన్న ఫర్టిలైజర్ షాపులో ఉన్న గుర్తుతెలియని పురుగుల మందు ఆదివారం కొనుక్కొని అట్టి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ సోమవారం తెల్లావారుజామున మృతి చెందాడని తెలిపారు.ఇట్టి కేసు విషయమై తన భార్య గుగ్గిళ్ల సుమలత ఫిర్యాదు మేరకు కసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఏకరూప యూనిఫామ్ క్లాత్ పంపిణీ

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత ఏకరూ యూనిఫామ్ క్లాత్ ను దర్జీలకు మంగళవారం ఎంఈవో శ్రీదేవి పంపిణీ జూన్ 5 లోగ విద్యార్థులకు యూనిఫామ్ అందించాలని తెలిపారు.మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులకు ఏకరూప బట్టలు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ గుమ్మడి లక్ష్మినారాయణ.ఏపిఎం గుళ్ళపల్లి శ్రీనివాస్,సిఆర్పి ఉపేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్తో యువకుడి మృతి

## ఐదుగురికి తీవ్ర గాయాలు

*వరంగల్ క్రైమ్, మే 21, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి యువకుడు మృతి చెందడంతో పాటు మరొక ఐదుగురికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం కాజీపేట మండలం నిట్ వరంగల్ సమీపంలోని బ్లూ జిమ్ వద్ద చోట ుచేసుకుంది. బ్లూ జిమ్లో అటెండర్గా విధులు నిర్వహించే కాఈోఎట దర్గాకు చెందిన విజయ్ (28) మంగళవారం ఉదయం జిమ్లో తమ పనులు చేసుకుంటూ అనంతరం జిమ్కు వచ్చ కస్టమర్లైన రాము విష్ణు సందీపలతోపాటు మరొక ఇద్దరు వ్యక్తులతో కలిసి జిమ్ ఫ్లెక్సీ బోర్డును తొలగించడానికి పై అంతస్తుకు వెళ్లి తాడుతో లాగుతుండడా భవనానికి ఆనుకొని ఉన్న హై టెన్షన్ కరెంటు తీగలకు ఫ్లెక్సీ బోర్డు తగలడంతో ఒక్కసారిగా అందరూ విద్యుత్ షాక్కు గురయ్యారు. ఈ ప్రమాదంలో విజయ్ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయాల పాలైన మరొక ఐదుగురుని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన ఏఎస్‌ఓలు

కాటారం, మే 21, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో ఏఎస్ఓల బృందం పర్యటన కొనసాగుతుంది. ఇందులో భాగంగా గంగారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలైన 1,2లను ఏఎస్ఓల బృందం మంగళవారం సందర్శించింది. అంగన్‌వాడీ కేంద్రాల యొక్క నిర్వాహణ గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు నిబంధనల మేరకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వారియొక్క విద్య వివరాలు, ఆటపాటలు, ఆరోగ్యలక్ష్మీ స్కీం



తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఎదుగుదలకు సరిపడా పౌష్టికాహారాన్ని అందజేయాలని, ఎప్పటికప్పుడు చిన్నారుల తల్లులకు, బాలింతలకు వారి ఆరోగ్య పరంగా పౌష్టికాహారం అందించే విధంగా సలహాలు సూచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓల బృందంతో పాటు సిడిపిఓ ఆర్.రాధిక, సూపర్‌వైజర్ వీణ, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాయిని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

కాటారం, మే 21, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో హైదరా బాద్‌లో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు నాయిని శ్రీనివాస్‌ను ఆశీర్వదింపజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగారంలో పల్లెప్రగతి పనులను పరిశీలించిన ఏఎస్ఓల బృందం

కాటారం, మే 21, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గంగారం గ్రామంలో మంగళవారం ఏఎస్ఓల బృందం పల్లె ప్రగతి పనులను పరిశీలన చేశారు. నర్సరీని సందర్శించి మొక్కలు వివరాలు, సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించి కంపోస్ట్ తయారీ విధానం, తడి పొడి చెత్త వేరు చేయు విధానంను పరిశీలించి గ్రామ పంచాయతీ సమకూర్చుకునే ఆదాయ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా క్రీడా ప్రాంగణంను సందర్శించి క్రీడల గూర్చి, డంపింగ్ యార్డును సందర్శించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను సందర్శించి వైద్య ఆరోగ్య సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ దగ్గరుండి వారికి అన్ని చూపిస్తూ వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వికలాంగుల జోలికొస్తే ఖబర్దార్

**-జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్**

మల్హర్‌రావు, మే 21, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామంలో దివ్యాంగురాలైన పల్లవి ఇంటిని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ అన్నారు. దొరల పెత్తందారి తనం,డబ్బు ఉన్నదనే అహంకారంతో వికలాంగుల జోలికొస్తే సహించేది లేదని ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అయితే ఖబర్దార్ మా వికలాంగుల సత్తా చూపించవలసి వస్తుందని హెచ్చరించారు. దివ్యాంగుల చట్టం 2016 92 ప్రకారం పల్లవి ఇంటిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భాదితురాలుతో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## కాటారం ఐటిఐలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కాటారం, మే 21, ప్రభాతవార్త

ప్రభుత్వ ఐటిఐ కళశాల కాటారంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఐటిఐ కళశాల ప్రిన్సిపాల్ భిక్షపతి ప్రకటనలో తెలిపారు. మొదటి ధపాలో భాగంగా వచ్చే నెల 10లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, సివిల్, కోఫా, డ్రాఫ్ట్‌మెన్ ట్రేడ్‌ల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత పొంది అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని వారు కోరారు. కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ భిక్షపతి కోరారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల మహేష్ గౌడ్**

గణపురం, మే 21, ప్రభాతవార్త



ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల మహేష్ అన్నారు. తీన్మార్ మల్లన్న అంటేనే పేదవాడు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అన్నారు. ఎన్నో అవంతారలు అడ్డంకులు ఎదురైన ప్రజల పక్షాన నిలబడిన పోరాటాల నాయకుడు అన్నారు. తీన్మార్ మల్లన్న చట్టసభల్లో అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లో పట్టభద్రులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తాడని జరగబోయే ఉప ఎన్నికల్లో మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సీసీ రోడ్డు పోశారు సైడ్ బర్మలు పోయడం మరిచారు

రేగొండ, మే 21, ప్రభాతవార్త



కాంట్రాక్టర్ల కక్కుర్తి, అధికారుల నిర్లక్ష్యం వ ల్ల గ్రామస్తులకు శాపంగా మారింది. ఆగ మేఘాల మీద రోడ్డు నిర్మించారు కానీ సైడ్ బార్మాలు పోయడం మరిచారు. దీంతో గ్రామస్తులు రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ఆందోళన చెందుతున్నారు. రేగొండ మండల కేంద్రంలో రెండు నెలల క్రితం జాతీయ ఉపాధి హామీ పథకం కింద 40 లక్షల సిసి రోడ్లు మంజూరయ్యాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేసి రోడ్డు నిర్మాణాలను ప్రారంభించారు. స్థానిక నాయకులు కాంట్రాక్టులు పనులు చేజెక్కించుకొని రోడ్లు నిర్మించారు. రోడ్డు నిర్మించి రెండె నెలలు పూర్తవుతున్న రోడ్డు కిరువైపులా మొరంపోయకుండా వదిలేశారు. ఈ రోడ్లపై వాహనాలు వెళ్లాలంటే జంకుతున్నాయి. రోడ్డు దిగితే ప్రమాదకరంగా మారి ఇబ్బందులక గురవుతున్నారు. వెంటనే మొరం పోసి సైడ్ బర్మాలు నిర్మించాలని మొరం పోసి సైడ్ బర్మాలు నిర్మించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

## మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి చేయూత

గణపురం, మే 21, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2006 బ్యాచ్ పదవ తరగతి గుర్రంపేట గ్రామానికి చెందిన కోడూరు ఓవెన్ కుమార్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న వారి చిన్ననాటి స్నేహితులు ఓవెన్ కుమార్ కుటుంబానికి అండగా నిలిచారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి వారి వంతు 70 వేల రూపాయలను పొదుపు చేసి స్నేహితుడు భార్య, పిల్లల పేర్లపై ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలిచిన ఓవెన్ స్నేహితులకు పలువురు అభినందనలు తెలిపారు.

## బూడిదపల్లి ప్రాథమిక పాఠశాలకు హద్దులు ఏర్పాటు చేయాలి

**-తాసీల్దార్‌కు విన్నవించిన మొగిలి రాజ్‌కుమార్ యాదవ్**

కాటారం, మే 21, ప్రభాతవార్త



కాటారం మండలం లోని రేగుల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బూడిదపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సర్వే నెంబర్ 201లో 0-18గుంటల భూమిని కేటాయించడం జరిగిందని, అట్టి భూమికి హద్దులు కేటాయించాలని కాటారం తాసీల్దార్ ఆర్.నాగరాజుకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కమిటీ కో-కన్వీనర్ మొగిలి రాజ్‌కుమార్ యాదవ్ వినతి పత్రంను మంగళవారం అందజేశారు. ప్రభుత్వ ఆస్తి అయినటువంటి ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన భూమి అన్యక్రాంతం కాకుండా ఉండేందుకు గాను రెవెన్యూ సర్వే అధికారితో హద్దులు ఏర్పాటు చేపించాలని తాసీల్దార్‌ను రాజ్‌కుమార్ యాదవ్ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈమేరకు తాసీల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రభుత్వ పాఠశాలకు హద్దులు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపడుతామని తెలిపినట్లు వారు వెల్లడించారు.

## గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

గణపురం, మే 21, ప్రభాతవార్త

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలను భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్ కుమారుడు బుర్ర వినోద్ గౌడ్ మంగళవారం ఆలయానికి దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన శ్రీనివాస్ గౌడ్, వినోద్ గౌడ్ లకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో యాంసాని రాజు, హనుమాన్ మాల ధారణ భక్తులు పాల్గొన్నారు.



# బీసీలకు దీర్ఘకాలిక అన్యాయంపై పోరాడాలి

## - యంసిపిఐ(యు) జాతీయ

## కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్

ప్రభాతవార్త-బాలసముద్రం:

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను సరిద్ది ఎన్నికలు నిర్వహించాలి, కానీ హడావుడిగా బీసీలకు అన్యాయం చేసే విధంగా ఎన్నికలు నిర్వహించద్దని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం యస్‌కే. నజీర్ అధ్యక్షతన ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ అశోక్ మాట్లాడుతూ 1980లో మండల్ కమీషనర్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 43 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని చెప్పినప్పటికి ఇంకా బీసీ సమాజంను దోపిడి చేస్తున్న తీరు అణిచివేత చేస్తున్న తీరు ఇప్పటికైనా ఆపాలని అన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను అపాలి: రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి....




రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం శకినతకి మంచి అధికారంలోకి రావటానికి అనేక తప్పుడు వాగ్దానాలు చేసి గద్దె మీదుకు రావడం ఇప్పుడు ఆ వాగ్దానాలు అమలుకు కుంటి సాకులు చెప్పడం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధాన్యాన్ని రూ.500 బోనస్ ఇస్తామని ఇప్పుడు సన్న ధాన్యంకే రూ.500 బోనస్ ఇస్తామనటం శోచనీయమన్నారు. ఆసరా పెన్షన్ వాగ్దానం అటుకెక్కిన తీరు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్ రూపకల్పన, మహిళలకు రూ.2500 వాగ్ధానాలు వైఫల్యమయ్యాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభునయలు వనం సుధాకర్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, మంద రవి పాల్గొన్నారు.




## ఉపాధిహామి పథకంపై సమీక్ష సమావేశం

పర్వతగిరి, మే 21, ప్రభాతవార్త



ఉపాధిహామి పథకంపై సమీక్షా సమావేశం డీఆర్‌డీవో కౌసల్యదేవి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో యాక్టీవ్ జాబ్‌కార్డు అందరికి పని కల్పించాలని, ప్రతి గ్రామంలో 200 మంది కూలీలకు పనులు కల్పించాలని అలాగే మండలంలో 150 ఫామ్‌ఫండ్స్, 10 ఫిష్‌బ్రీడింగ్ పండ్స్, 150 ఎకరాల్లో హర్టికల్చర్ ప్లాంటేషన్ చేయించాలని చెప్పారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో వర్షపు నీటిని భూమిలో ఇంకేందుకు రూఫ్ టాప్ హార్‌వెస్టింగ్ స్ట్రక్చర్, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడీషనల్ డీఆర్‌డీవో రేణుక, ఎంపిడివో ఎం.శంకర్, ఏపీవో, ఈసీ, టీఏలు, సీవోలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

## ఆధునిక భారతదేశ సృష్టికర్త రాజీవ్‌గాంధీ

పర్వతగిరి, మే 21, ప్రభాతవార్త



ఆధునిక భారతదేశ సృష్టికర్త, భారతరత్న, ఐటి రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన పితామహుడు భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్థంతి సందర్భంగా పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ నివాళ్లరినపంచారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిలన మాట్లాడుతూ భారత దేశానికి 7వ ప్రధాన మంత్రిగా అతి చిన్న వయసు లోనే రాజీవ్‌గాంధీ దేశానికి ఎనలేని సేవలందించారని దేశం కోసం తమ కుటుంబం మొత్తం ప్రాణత్యాగం చేసారని మరొక సారి గుర్తుచేశారు. అనేక అసాంఘీక శక్తులు, దేశవిచ్చిన్నానికి మతం, కులం ప్రాంతం పేరుతో ఇబ్బందులు కలిగించే పరిస్థితుల్లో రాజీవ్‌గాంధీ దేశ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత నవ భారత నిర్మాణంలో తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోలు శ్రీనివాస్‌నాయక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి కుమారస్వామి, బొట్ల కనకరాజు, జిల్లా నాయకులు, బొట్ల వెంకన్న, వంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తలపిస్తున్న పోలీస్ కాలనీ

ప్రభాతవార్త-సుబేదారి

హనుమకొండ పోలీస్ కాలనీలోని రోడ్ నెంబర్ 1లో గల ఖాళీ ప్రదేశంలో విపరీతమైన చెత్త పేరుకుపోయి డంపింగ్ యారునడను తలపిస్తుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భరించలేని దుర్వాసన వెలువడుతుందని కాలనీవాసులు అధికారులకు మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ఈ చెత్తను తొలగించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.



## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

### -నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒడితల ప్రణవ్

పరకాల, మే 21, ప్రభాతవార్త



పట్టబద్రుల ఓటర్లను నాయకులు, కార్యకర్తలు స్వయంగా కలిసి మొదటి ప్రాధాననయత ఓటు వేయాలని విజ్ఞప్తి చేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్నను పరకాల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎన్నికల పరకాల నియోజకవర్గ కోఆరినడనేటర్ ఒడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. మంళవారం పరకాల పట్టణంలో వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిల మండల స్థాయి సన్నాహక సమావేశం పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోఆరినడనేటర్ ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని బిఆర్ఎస్, బిజెపిలకు వేసే ఓట్ల వల్ల ఒరిగేది ఏమి లేదని పట్టభద్రుకు చెప్పి ఓటు అడగాలని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను పట్టభద్రులు నమ్మె పరిస్థితిలో లేరని, మోది పదేండ్ల పాలనలో సంవత్సరానికి రెండు కోట్ల చొప్పున దేశానికి 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందన్నారు. అవి ఇవ్వకపోగా.. 40 కోట్ల మంది భారతీయులకు అన్నం లేకుండా చేశాడని విమర్శించారు. యువత విద్యార్థుల ఆత్మబలిదానాలతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి అనేక హామీలిచ్చిన ఏ ఒకనకటి అమలు చేయలేదన్నారు. అందుకే గడిచిన శాసనసభ ఎన్నికలలో ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా పట్టభనరదులైన ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి ఓటు వేసే ఆ పార్టీలకు చెప్పనున్నారని ఆయన అన్నారు. వచ్చే ఐదు రోజులు కీలకమని ఈ ఐదు రోజులలో ప్రతి కార్యకర్త పట్టభద్రుని కలిసి ఓటు అడగాలని ప్రతి ఓటు కీలకమని మొదటి ప్రాధాన్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీనానమర్ మల్లన్నకు పరకాల నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల మండల పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడినడ, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పరకాల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, పట్టభద్రుల బూత్ ఇంచార్జిలు గ్రామ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆశయాలను సాధించాలి

కాజీపేట, ప్రభాతవార్త :

భారత్ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ఆశయాలను సాధించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇప్ప శ్రీకాంత్ కోరారు. కాజీపేట 47వ డివిజన్‌లోని బోడగుట్టలో ఆ డివిజన్ మాజీ అధ్యక్షుడు దొంగల కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్థంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.బిలాల్, సి.సాయినాద్, ఎల్లయ్య, పి.కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాలను ఆదుకోవాలి

కాజీపేట, ప్రభాతవార్త :



ఐనవోలు మండలంలోని వనమాల కనపర్తి గ్రామాలకు చెందిన గొర్రెల మృతి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మాజీ చైర్మన్ మేకల కేదారి యాదవ్ కోరారు. వనమాల కనపర్తి గ్రామంలోని బాధిత కుటుంబాలను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..33 గొర్రెల మృతితో పెంపకందారుల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జక్కుల రవి, బోయిని వెంకన్న, దాసరి చేరాలు, అరికాల కుమారస్వామి, బండి వెంకటస్వామి, బాల కొమురయ్య, జక్కుల ఉప్పలయ్య, చంద్రయ్య, పెద్ద కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వరాజ్య స్థాపకుడు నవభారత నిర్మాత రాజీవ్‌గాంధీ

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త



దేశ సౌభ్రతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు గ్రామ స్వరాజ్య స్థాపకుడు నవ భారత నిర్మాత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. భారత ప్రధాని దివంగత స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని చెన్నారావుపేట కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘతన రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు మధుసుదన్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే ఓటు వేయాలి**

**రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.ఎండీ.రియాజ్**

**ములుగు, మే 21, ప్రభాతవార్త :**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ. రియాజ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి పట్ట భద్రులను కలిసేందుకు వచ్చిన సందర్భంగా ఆయన పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధ పరిస్థితిలో సైతం లెక్క చేయక పేదల పక్షాన, నిరుద్యోగుల పక్షాన నిలబడి కొట్లాడిన మల్లన్నను పట్టభద్రులు సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని రియాజ్ విజ్ఞప్తి చేశారు. గడిచిన పదేళ్లలో నుండి ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై తన గొంతును వినిపించిన తీన్మార్ మల్లన్న ను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నను



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎండీ. అహ్మద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ఎస్సీ సెల్ ములుగు మండల అధ్యక్షులు మట్టవాడ తిరుపతి, యూత్ కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు, పత్తిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సారయ్య, పట్టభద్రులు బల్గూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపును ఎవ్వరు అపలేరు

**నర్సింహులపేట, మే 21, ప్రభాతవార్త**



వరంగల్.. నల్గొండ.. ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు బలపర్చిన తీన్మార్ మల్లన్న గెలుపును ఏ శక్తులు ఆపలేవని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పల్ల మాలతీరెడ్డి అన్నారు. గురువారం ఈ మేరకు తీన్మార్ మల్లన్నకు మద్దతుగా ఎమ్మెల్సీ ఓటర్లను కలుసుకుంటూ మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజాసమస్యల పరిష్కారం కోసం గత దశాబ్ద కాలంగా తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ అడుగడుగున ప్రజాసమస్యల కోసం పోరాటం చేస్తున్న ప్రశ్నించే గొంతుక అన్నారు.

## నూతన విద్యుత్‌స్థంభం ఏర్పాటు

**వార్త కథనానికి స్పందన....**

**దంతాలపల్లి,ప్రభాతవార్త**



ఇటీవల వార్త పత్రికలో 'పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం. . పట్టించుకోని అధికారులు' అనే కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు ఎట్టకేలకు మంగళవారం మండలంలోని బీరిశెట్టిగూడెం శివారు వంతులు తండాలో విరిగిన విద్యుత్ స్థంభం స్థానంలో నూతన విద్యుత్ స్థంబాన్ని వేయించి విద్యుత్‌ను సరిచేయడంతో తండా వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తు విద్యుత్ ఏఈ ప్రవీణ్ బృందాన్ని అభినందిస్తున్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 వాషింగ్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన సెంట్రల్ జీవో వేతనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు ఏరియా పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ఎ.మంగీలాల్, ప్రసాద్, సామేలు, వెంకటాచారి, నాగేశ్వరరావు, మహర్షి, రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**

ఈ నెల 22న మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం గ్రామం హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 2 గంటలకు పినపాక నియోకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, ఇంచార్జిల సమావేశం నిర్వహించనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరవుతుతారని, సకాలంలో అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగించాలి



**చిన్నగూడూరు, మే21, ప్రభాతవార్త**

దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగించాలని చిన్నగూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ శాస్త్రసాంకేతిక రంగాల్లో దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తెం రమేష్, కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, బిక్కునాయక్, దాసరి రాజు, పట్ల కిరణ్, అనిల్, ఉప్పలయ్య, శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ .. నవభారత నిర్మాణానికి స్వర్గీయ రాజీవ్‌గాంధీ ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. భారతదేశంలో సాంకేతిక అభివృద్ధికి ఆద్యుడైన రాజీవ్‌గాంధీ పరిపాలనలో అనేక సంస్కరణలు తెచ్చి భారతదేశం ప్రపంచ పటంలో ముందుకు దూసుకువెళ్ళడానికి రాజీవ్‌గాంధీ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, కనుబుద్ది దేవా, డింగి సందీప్‌రెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, మద్ది కుమారి. నాగేశ్వరరావు, వినోద్, ప్రవీన్, నాగరాజు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**కొనుగోలుపై రైతులకు బిల్లులు ఇవ్వాలి**

**సిఐ మేకల రంజిత్ కుమార్, ఏడీఏ శ్రీపాల్**

**ములుగు మండల వ్యవసాయాధికారి సంతోష్**



**ములుగు, మే 21, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని విత్తన దుకాణాలను వ్యవసాయ మరియు పోలీసు శాఖ ల ఆధ్వర్యంలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, విత్తనాలు సరైనవి రైతులకు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానంగా డీలర్లు నాణ్యమైన విత్తనాలు అందించాలని, రైతులు అడిగిన విత్తనాలనే ఇవ్వాలని, బలవంతంగా ఇష్టంలేని విత్తనాలు ఇవ్వరాదని అన్నారు. కొనుగోలు చేసిన రైతులు విధిగా బిల్లులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్, ఏడిఏ కంటె శ్రీపాల్,ఎస్సై లక్ష్మారెడ్డి,మండల వ్యవసాయాధికారి సంతోష్ పాల్గొన్నారు.

## తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెగా ఎర్రి లింగారెడ్డి ?

**నర్సింహులపేట, మే 21, ప్రభాతవార్త**




తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెగా మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన ఎర్రి లింగారెడ్డి పేరును అదిష్టానికి పంపించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగ పడమటిగూడెం గ్రామానికి చెందిన లింగారెడ్డి గత 10సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అదికారం లేకున్నా పార్టీ కష్టకాలంలో సైతం పార్టీ బలోపేతానికి ఆహార్నిషలు కృషిచేసిన నాయకునిగా, ప్రస్తుత డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ రామచంద్రునాయక్ గెలుపులో విశేష సేవలందించిన వ్యక్తిగా ఎమ్మెల్యే వద్ద మంచి పేరు ఉండటంతో ఎమ్మెల్యే సైతం లింగారెడ్డికే తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెగా నియామకం చేసె దిశలో పావులు కదుపుతున్నందున లింగారెడ్డి చైర్మెన్‌గా ఎంపికయ్యే అవకాశాలు వందశాతం ఉన్నట్లు సమాచారం.

## వర్ధంతి సందర్బంగా సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంబోతుల సుదర్శన్‌రావు 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో సుదర్శన్ కుమారుడు బొంబోతుల రాజీవ్, మనుమడు బొంబోతుల హవీష్‌రామ్ ల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, రత్నం రజనీకాంత్, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చాట్ల రవి, మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ, భీమవరపు వెంకటరెడ్డి, కొప్పుల రాజా, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, సతీష్, ప్రవీణ్, అరుణ్, పండు, తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

ఏటూరునాగారం మండలం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పదో వార్షికోత్సవం సందర్భంగా తిరుగు వారం మంగళవారం అమ్మవారికి గౌడ కులస్తులు కుటుంబ సమేతంగా వచ్చి బోనాలు సమర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉదయం 11 గంటలకు నుండి 3 గంటల వరకు నిర్వహించారు. భక్తులు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మెన్ కునూరు అశోక్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు గడ్డం మహేష్ గౌడ్, గడ్డం రాజమౌళి గౌడ్, సప్పిడి రామ్ నర్సయ్య గౌడ్, కూనూరు మహేష్ గౌడ్, మెరుగు వెంకటేశ్వర్లు గౌడ్, బూర రాజయ్య గౌడ్, సంఘం సభ్యులు, పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.








# గాలి..వాన బీభత్సం..

## విరిగిన చెట్లు,విద్యుత్ స్థంభాలు, అందాకారంలో పలు గ్రామాలు

**కరకగూడెం,ప్రభాతవార్త:**



కరకగూడెం మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం వీచిన బలమైనగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీవర్షం గ్రామాల్లో విధ్వంసం సృష్టించింది గాలి దాటికి పలు ఇంటి రేకుల కప్పులు లేచిపోగా చిరుమళ్ల, ఘునాదపాలెం తధితర గ్రామలాల్లో చెట్లు విరిగిపడి సుమారు 5 విద్యుత్ స్థంభాలు విరిగి నేలరాలినవి.దీంతో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది..విద్యుత్ లేకపోవండంతో అంతా అయోమయంగా మారింది.

# మొండికుంటలో ఘనంగా రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి

**అశ్వాపురం,మే21,ప్రభాతవార్త.**



భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిసభను మంగళ వారం మొండికు ంటలోని రాజీవ్‌గాంధీ విగ్రహం కాంగ్రెస్ శ్రేణులు ఘన ంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత పూలదండలు వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ మొండికుంట గ్రామశాఖ అధ్యక్షుడు కొండాబత్తుల ఉపేందర్ పతాకావిష్కరణ చేశారు.అనంతరం వృద్ధాశ్రమాలలోని వృద్దులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్నతనంలోనే దేశప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి పయనంలో నడిపించారని,1991మే21 తమిళనాడులోని పెరంబుదూరులో బహిరంగసభకు హాజరవుతుండగా మానవబాంబుకు బలయ్యారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన అడుగు జాడలలో నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపిపి కమటం నరేష్ పార్టీ సీనియర్ నాయకులు బట్టా సత్యనారాయణ ఒరుగంటి రమేష్ ముత్తినేని వాసు ఊసా అనిల్ కందిమళ్ళ రాంరెడ్డి మారోజు కృష్ణమాచారి చిట్యాల సత్యం కాంగ్రెస్ నాయకులు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

**పినపాక, మే 21, ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతిని మండలంలో మంగళ వారం నిర్వహించారు. కాంగ్రెస్ మండలా ధ్యక్షులు రామనాథం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో గల కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలతో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించారని అన్నారు. అలాంటి మహనీ యుని కలల సాకారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈనెల 27న జరిగే ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని నిరుద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీను, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, యువజన నాయకులు కొరస ఆనంద్, గట్ల శ్రీనివాస రెడ్డి, పొనగంటి మల్లయ్య, గంగిరెడ్డి సంజీవ్ రెడ్డి, బోడ రమేష్, జక్కా వెంకటేశ్వర్లు, జాడి రాంబాబు, తాళ్లూరి కాంతారావు, కొండేరు పుల్లయ్య, స్వతంత్ర రెడ్డి, బోడ లక్ష్మణ్‌రావు, కొమరం రమేష్, రామ్మోహన్, మద్దెల సమ్మయ్య, ఏసు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీ గ్రామాల్లో మలేరియా సర్వే

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**



మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మలేరియా సర్వే నిర్వహించారు. మండలంలోని రేగులగండి, సర్వాయిగుంపులో మలేరియా సర్వే నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు పడుతున్ననేపథ్యంలో మురికి కాలువల్లో, కంటేనర్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. తొలుత షుగర్, బీపి వంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది ఉమేష్, లక్ష్మీ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతును గెలిపించాలి

## -మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**



ఈ నెల 27న జరగనున్న పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతును గెలిపించాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు కోరారు. ఆయన మంగళవారం ఉదయం మణుగూరు మండల కేంద్రంలోని కూనవరం గ్రామంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టు భద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓట్లు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మడి వీరన్నబాబు, బర్ల సురేష్, వెంకన్న, సూరయ్య, రామారావు, హాటియా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలి

## -డీవైసీఎంవోకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టీపా స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఆసుపత్రి ఇంచార్జి డీవైసీఎంవో డాక్టర్ శేషగిరిరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఇంచార్జి నాయకులు నాగెల్లి వెంకటేశ్వర్లు, కొత్తగట్టు రామాచారి, మునిగెల నాగేశ్వరరావు, బంగారి పవన్‌కుమార్, గుగులతో రమేష్, ఇజ్రాయిల్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

**పినపాక, మే 21, ప్రభాతవార్త**

పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారులు రైతులకు తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్ ఉండి ఆధార్‌కార్డుతో వచ్చినట్టయితే ఒక్కొక్క రైతుకు 30 కేజీల జీలుగు విత్తనాలు గల రెండు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్థానిక రైతులు తమ పాస్ పుస్తకాలు తీసుకొచ్చి జీలుగు విత్తనాలు తీసుకెళ్లాలని వారు కోరారు. ఒక్కో రైతుకు రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు పలువురు రైతులకు జీలుగు విత్తనాలు అందజేశారు. వ్యవసాయధికారులు, సహకారం సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ వర్ధంతి

**కరకగూడెం,ప్రభాతవార్త:**



కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆద్వర్యంలో రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు ఆర్పించారు..అనేక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించిన మేధావి,రాజకీయ వేత్త రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు.

# జీలుగులు అమ్మకాలు



**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**

మణగూరు పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం జీలుగులు విత్తనాలు రైతులకు అమ్మకాలను ప్రారంభించారు. మణుగూరు ఏవో రామశివరావు జీలుగు విత్తనాలను రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీలుగు విత్తనాలు 30 కేజీల బ్యాగ్ ధర రూ.11,116 అని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంఘం సీఈవో టి.జ్ఞానదాస్, సిబ్బంది ఎండీ తాజుద్దీన్, జీ.రాఘవులు, ఎస్.శివకుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21 :**

మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు పీరినాకి నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, శివసైదులు, గాండ్ల సురేష్, బాబ్‌జానీ, దొబ్బలవెంకటప్పయ్య, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను పరిశీలించిన అధికారుల బృందం

**-కొడవటంచ గ్రామాన్ని సందర్శించిన సెక్షన్ అధికారులు**

*రేగొండ, మే 21, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ పథకాలను, గ్రామంలో ఉన్న అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలను సెక్షన్ అధికారుల బృందం పరిశీలించారు. మంగళవారం మండలంలోని కొడవటంచ గ్రామాన్ని అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం సందర్శించారు. ఈ బృందం ఢీల్లీ నుండి జయశంకర్ జిల్లాలోని ఐదు మండలాలలో ఐదు గ్రామాలను ఎంపిక చేసి ఐదుగురు సభ్యులుగా సందర్శించారు. కొడవటంచ గ్రామంలో ఐదుగురు సభ్యులు మంగళవారం అంగన్వాడి సెంటర్ లను, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి పిల్లలకు, బాలింతలకు అందుతున్న పౌష్టిక ఆహారాన్ని గురించి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మించిన వైకుంఠధామం, క్రీడా ప్రాంగణాన్ని, హరితహారాన్ని, నర్సరీని పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల వివరాలు తెలుసుకున్నారు. కూలీలక కూలి ఎంతా అందుతుంది ఎంతమంది కూలీలు కూలీలకు కూలీ ఎంత అందుతుంది, ప్రతిరోజు



ఎంతమంది కూలీలు పని చేస్తున్నారు అనే వివరాలను తెలుసుకున్నారు. ట్రైనింగ్ లో భాగంగా సెక్షన్ అధికారులు గ్రామాలను సందర్శించినట్లు తెలిపారు. మరో నాలుగు రోజులపాటు గ్రామంలో అన్ని వివరాలను తెలుసుకుంటారని అన్నారు. వారి వెంట పంచాయితీ కార్యదర్శి అమూల్య, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో విధులు నిర్వహించు నోడల్ అధికారులు, పోలీస్, పిఓలు, ఎపివోలు, ఓపిఓలు, రూట్ అధికారులు, సెక్టార్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడిఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన విధులు నిర్వహణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పట్టభద్రుల ఉపఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 12,535 మంది పట్టభద్రుల ఓటు హక్కు వినియోగించుకోనున్నరని, ఇందుకొరకు 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్ సక్రమంగా నిర్వ హించుటలో పిఓలు, ఏపిఓలు, ఓపిఓల విధుల చాలా కీలకమని అన్నారు.



పట్టభద్రుల ఉప ఎన్నికలో 19 మంది పీఓలు, 19 మంది ఏపిఓలు, 38 మంది ఓపిఓలకు విధులు కేటాయించామన్నారు. పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఎన్నికల నియమ నిబంధనలు మేరకు తు.చ తప్పక విధులు నిర్వ హించాలని, విధులపై అవగాహన కొరకు పిఓ హ్యాండ్ బుక్ కూలంకషంగా అవపాశన పట్టాలని అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరును ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అలాగే ఓటర్లు ఓటు హక్కు వినియోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్‌పెన్ తో పోటిలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమసంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటు వేసే వ్యక్తి పేరు ప్రక్కన 1 నుండి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే ఓటు చెల్లుబాటు కాదని అన్నారు. పిఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బాలెట్ చెల్లుబాటు కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ ఆఫీసర్ సంతకం చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పిఓతో పాటు ఎపిఓ, ఓపిఓ ఉంటారని తెలిపారు. 27వ తేది ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపాలని, బాక్స్ మొత్తం ఖాళీగా ఉండాలని తెలిపారు. ఆ సమయంలో విడియో గ్రఫీ చేసి తదుపరి పోలింగ్ బాక్సుని క్లోజ్ చేసి సీల్ వేయాలని, తర్వాత పోలింగ్‌ను ప్రారంభించాలని అన్నారు. టెండర్ ఛాలెంజ్ ఓట్లు వేస్తే పిఓ ప్రత్యేక ఎన్వలప్ లో భద్రపరచాలని అట్టి వివరాలు పిఓ డైరీ లో నమోదు చేయాలని అన్నారు. ఓటరు కు ఎడమ చేతి మధ్య వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలని అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బందికి ఓటు హక్కు వినియోగానికి ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కలెక్టర్ కార్యాలయంలోని జి5 నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఈ నెల 23 వ తేదిన ఓటు హక్కు వినియోగానికి సమయం కేటాయించామని ఆయన పేర్కొన్నారు. ఐడిఓసి కార్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 26వ తేదిన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని మరుసటిరోజు పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది శిక్షణ నోడల్ అధికారులు అవినాష్, శామ్యూల్, ఆర్డీవో మంగిలాల్, డిఎస్పి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము చేసుకోవడానికి సోషల్‌మీడియా పేరు !?

**-ఇష్టారాజ్యంగా వార్నింగ్‌లు**

**-నిఘాలేని తీరు చూడు!**

*పరకాల- ప్రభాతవార్త:*

ఇటీవల కాలంలో సోషల్‌మీడియా ఆకృత్యాలు, దందాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. సొమ్ము చేసుకోవడానికి సోషల్‌మీడియా పేరును అడ్డంగా పెట్టుకొని అందిన కాడికి దండుకోవడం షరామాములుగా మారింది. పరకాల సెగ్మెంట్ పరిధిలో జరిగే అక్రమాల లాంటి ఉదంతాలు రాష్ట్రంలో అనేకం చోటు చేసుకుంటున్నాయి. ఎందుకంటే వారిపై సరైన నిఘా లేకపోవడమే ప్రధాన కారణంగా విశదమవుతుంది. ఇటీవల పరకాలలో అప్పు తీసుకున్న వ్యక్తిని ఏకంగా కిడ్నాప్ చేశారు. అతని చేత బలవంతంగా రూ.23లక్షల ఆస్థిని బాండ్ పేపర్ మీద సంతకాలు చేయించారు. తదనంతరం వదిలివేయడం సదరు బాధితులు పోలీస్ ఉన్నతాధికారిని కలిసి వివరాలు తెలపడంతో డొంక కదిలింది. ఇక్కడ సోషల్ మీడియా పేర ఒక గ్రూపు ఉంది. ఇరు వర్గాల పంచాయతీలు చేయడంలో వారు సిద్ధ హస్తులు, భూమి కబ్జాల విషయంలోనూ ఆ గ్యాంగ్ ప్రధాన భూమికి పోషిస్తుంది. గంజాయి స్మగ్లర్‌లకు వీరి అండ ముఖ్యమైంది. వారికి సహకారం అందించి పరిహారం పొందడం షరామాములు. అలాగే చెరువుల్లోని మట్టిని తరలించిన ఆ గ్యాంగ్‌కు డబ్బు ముట్ట చెపానపలిందే. అలాగే కంచ కింద వదిలివేసిన భూముల మొరం తరళిస్తున్నా వారికి నజరానా అందించాల్సిందే. పిడీఎస్ బియ్యం రవాణా దారులు మినహాయింపు కాదు. ఎవరెవరు ఎక్కడి నుంచి బియనయం సేకరిస్తున్నారని వేగుల ద్వారా తెలుసుకొని వారికి చేరవేయడం ప్రధమ కర్తవ్యం. అలాగే ఇటీవల కొండ మల్లెపల్లిలో 35 లారీల్లో గోవులను తరళిస్తున్న వారిని అడ్డుకొని బెదిరింపులకు గురి చేయడం విస్తృత ప్రచారం. సోషల్‌మీడియాలో ప్రసారం చేస్తామని రూ.4.50 లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో రూ. రెండు లక్షలు ఇచ్చారు. మిగతావి ఇవ్వాలని బెదిరించడంతో తాము చేసేది తప్పు అయిన తప్పుడు గాళ్లకు తలొగ్గడం ఏమిటని ఏకంగా పసువులను తరళిసునతన్న లారీ డ్రైవర్ నల్లగొండ జిల్లాలోని కొండమల్లెపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో వేరువేరు రకాలుగా జరుగుతూనే ఉన్నాయి. ఎందుకంటే అలాంటి అరాచక దుర్ఘటనలపై పోలీసుల నిఘా లేకపోవడమే ధీమాతో సోషల్‌మీడియా పేర అక్రమాలకు పాల్పడడం విశేషం. ఇటీవల పరకాలలో జరిగిన సంఘటనలో సోసల్ మీడియా అని చెప్పుకుంటున్న అతనితో పాటు మరి కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. అయినా బెయిల్‌పై వచ్చిన వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం అని జనం ఈసడించుకుంటూ చర్చించుకుంటున్నారు.

# అడిషనల్ కలెక్టర్ తనిఖీలు

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*



మండలం లోని ఏటూర్, చింతగూడెం, గ్రామపంచాయితిలలోని పాఠశాలల్లోని మౌళిక వసతుల నిర్మాణపనులను అదనపు కలెక్టర్ శ్రీజా తనిఖిలు చేసారు. అమ్మ అదర్శ కమిటిల భాగసామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల నిర్మాణ పనుల నిధుల విడుదల నేపథ్యంలో ఈ తనిఖిలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అలస్యమైన పనులను వెంటనే పూర్తి చేయ్యాలని అమె అన్నారు. ఎంపిడిఓ వనిత, పంచాయితిరాజ్ ఎఇ బిక్షపతి, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర అధికారుల బృందం

**-రోజు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సేవలపై ఆరా..**

*కాటారం, మే 21, ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగారంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఏఎస్ఓల బృందం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు నిర్వహించే వైద్యసేవల గూర్చి వివరాలు అడగి తెలుసుకున్నారు. ఆశాల ద్వారా నిర్వహించే సేవల గురించి, మాతా శిశు సంరక్షణ సేవల గురించి, చిన్న పిల్లల వ్యాధుల నివారణ టీకాలు, టీబి, సీజనల్ వ్యాధులు, షుగరు, బీపి వ్యాధుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సరైన మందులు అందుతున్నాయా లేదా, బీపీ, షుగరు పరీక్షలు నిర్వహిస్తున్నారా అని, అదేవిధంగా వారికి సకాలంగో మందులు అందుతున్నాయా అనే దాని గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం ద్వారా షుగరు, బిపీ పరీక్షలు వారు చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఓలు హిమాన్ష్ నిషాన్ సింగ్ నీరజ్ కుమార్, వివేక్ కుమార్, గంగారం ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, ఏఎన్ఎం రజిని, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ఏపిఓ నేరడ వెంకన్న, ఆశా కార్యకర్తలు రజిత, కవిత, కాంత, స్వరూప తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యంపై ఏఓ కళ్యాణి ఫోకస్

**రైతులకు సలహాలు సూచనలు**

**తూర్పార పట్టిన ధాన్యాన్ని ఆరబెట్టాలి**

**వ్యవసాయాధికారిణి ఎం. కళ్యాణి**

*వెంకటాపూర్, మే 21, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటను, వరి ధాన్యాన్ని మండల వ్యవసాయాధికారి ప్రత్యేకఫోకస్ పెట్టారు. గత మూడు రోజులుగా వ్యవసాయ విస్తరణాధికారి వి. జీవన్ రెడ్డి తో కలిసి మండలంలోని పలు గ్రామాలలో తిరుగుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వరి ధాన్యం తడువకుండా రైతులు టార్పాలిన్ కవర్‌లు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని తాలు లేకుండా తూర్పార పట్టి ధాన్యాన్ని ఆరబెట్టాలని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు లైసెన్స్ పొందిన డీలర్ వద్దె కొనుగోలు చేయాలని, రశీదు తప్పకుండా తీసుకోవాలని ఏఓ కళ్యాణి రైతులకు సూచించారు.



# హామీలను విస్మరించిన కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు తగిన బుద్ధిచెప్పాలి

**-బిజెపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి**

**-బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి ఈటల రాజేందర్**

*ప్రభాతవార్త-సుబేదారి:*

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా హనుమకొండ కిషన్‌పురలోని వాగ్దేవి కాలేజీలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం హామీలను అమలు పర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఇక బిఆర్ ఎస్ ప్రభుత్వం కోట్లను కొల్లగొట్టి నిరుద్యోగులను ఊసూరు మనిపిం చిందన్నారు. అలాంటి పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధిచెపానవలన్నారు,



దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న బిజెపి పార్టీని ఆశీర్వదించి పట్టభద్రుల ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురళీగౌడ్, వరంగల పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, రాష్ట్ర కారనయవర్గ సభ్యులు పెసరు విజయచందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పులి సరోత్తం రెడ్డి, వాగ్దేవి సంస్థల అధినేత చందుపట్ల దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈసెట్ 2024 పరీక్ష ఫలితాలలో వరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రభంజనం

*వరంగల్ కలెక్టరేట్, మే 21, ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ యూనివర్సిటీ, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో నేరుగా రెండవ సంవత్సరంలో ప్రవేశం కోసం జరిగిన ఈసెట్-2024 పరీక్షలో ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి 10 ర్యాంకులలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో 3,4,9 ర్యాంకులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో 1,2,5,6,7 ర్యాంకులు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో 2,4 ర్యాంకులు, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 2,6,10 ర్యాంకులు కైవసం చేసుకొని ప్రభంజనం సృష్టించారు. ఇందులో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎన్. దీక్షిత్ 3వ ర్యాంక్, పి. వివేక్ 4వ ర్యాంక్, బి. హేమశ్రీ 9వ ర్యాంక్, పి. నాగసాయి యశ్వంత్ 19వ ర్యాంక్ సాధించగ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ఎం. నవ్య శ్రీ 1వ ర్యాంక్, వి. వైష్ణవ్ 2వ ర్యాంకన, వి. అర్పిత 5వ ర్యాంక్, కె. హర్షిత 6వ ర్యాంక్, పి. హారిక 7వ ర్యాంక్, ఎండీ. సోహైల్ 11వ




ర్యాంగ్ సాధించగ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో టి. శ్రీవాత్సవ్ 2వ ర్యాంక్, ఎం. కౌశిక్ కుమార్ 4వ ర్యాంక్ సాధించగ, మెకా నికల్ ఇంజనీరింగన విభా గంలో కె. చందు 2వ ర్యాంక్, కె. అఖిల్ 6వ ర్యాంక్, బి. నిఖిల్ 10వ ర్యాంక్, ఓ. గౌతమ్ 12వ ర్యాంక్ సాధించారని ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ ప్రిన్సిపాల్ డా॥బైరి ప్రభాకర్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సా హం అందించిన కళాశాల విభాగ అధిపతులను, అధ్యాపకులను ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ ప్రిన్సిపాలన డా॥ బైరి ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.

# పెద్దల సభకు మేధావిని పంపండి

**- బిఆర్ఎస్వి రాష్ట్ర సీనియర్ నాయకులు డా॥ పాలమాకుల కొమురయ్య, దామెదర్**

**- కె.యు బి.ఆర్.ఎస్. వి ఇన్చార్జి జెట్టి రాజేందర్**

*వరంగల్ కలెక్టరేట్, మే 21, ప్రభాతవార్త:*

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా కె.యు బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని ఎల్.ఐ.సి కేంద్ర కార్యాలయం, బీఎస్ఎన్ఎల్, ఎల్బి కళాశాల, కాళోజీ హెల్త్ యునివర్సిటీలోని పట్టభద్రులను కలసి ఏనుగుల రాకేష్ రెడ్డికి సీరియల్ నెంబర్ 3లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ ప్రత్యేకమైన పట్టభద్రుల ఎన్నికల్లో మేధావులు విజ్ఞతతో



పెద్దల సభకు గౌరవాన్ని పెంచే దిశగా ఏనుగుల రాకేస్ లాంటి ఒక విద్యావేత్తను శాసన మండలికి ఒక పోరాట గొంతుకగా పంపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, కె.యు నాయకులు పిన్నింటి విజయ్ కుమార్, కొమురం సిద్ధు, రాజశేఖర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించిన అధికారులు

*హసన్ పర్తి ప్రభాతవార్త:*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 65వ డివిజన్ భీమారంలో ఉన్న శ్యామల చెరువును కొంతమంది అప్పటి బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు అధికార పార్టీ నాయకులు కబ్జా చేయుటకు పూనుకొని అక్రమంగా నిర్మాణాలను చేపట్టారు. అనేకసార్లు గ్రామస్తులు అడ్డుకున్నప్పటికీ అధికార బలంతో యదేచ్చగా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం మారినప్పుడు స్థబ్దంగా ఉన్న నాయకులు కండువా మార్చుకొని మళ్లీ కబ్జాలకు పాల్పడుతూ తమ నైజాన్ని చాటుకుంటున్నారు. ఇదే క్రమంలో ఎన్నికలు ముగిసిన వెంటనే మళ్లీ చెరువు శిఖరంలో అక్రమ నిర్మాణాలను తెర లేపారు. దీన్ని గ్రహించిన గ్రామస్తులు, భాజపా, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ నిర్మాణాల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు మంగళవారం శ్యామలచెరువులో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించుటకు పూనుకున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న సమయంలో భూకబ్జాదారులు అక్కడికి రాకుండా ఉండడంలోనే వారి దొంగతనం తేటతెల్లమవుతుంది. గతంలో సైతం అక్రమ నిర్మాణాలను తొలగించి కబ్జాదారులను హెచ్చరించినప్పటికీ వారి తీరు మారకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కబ్జాదారుల తీరు మార్చుకోకపోతే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించిన సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, శ్రీకాంత్‌లతో పాటు బీజేపీ నాయకులు నాతి రమేష్, పప్పుల రమేష్, వల్లాల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుల కుమార్, బీఆర్ఎస్ నాయకులు చింతా లక్ష్మణ్, జక్కుల యాకయ్య, సిహెచ్.సతీష్, బూర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.








# చెత్తకుప్పలో 'చెత్త రిక్షాలు'

**లక్షలాది రూపాయలు వృధా!**

*పరకాల- ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్యానికి పెద్దపీట వేశాయి. పంచా యతీలకు మూడు చక్రాలు రిక్షాలు, అందించి నరగామ జనాభా ప్రతిపాదికన ఒక్కొక్క గ్రామపంచాయతీకి మూడు నుంచి ఐదు రిక్షలు మంజూరు చేయడం జరిగింది. అందుకు గాను లక్షలాది రూపాయలు కేటాయించి స్వచ్ఛ భారత్ మిషన్(గ్రామీణ) తెలంగాణ పేరుతో చెత్త రిక్షాలు పంపిణీ చేసింది. కొన్నాళ్ల పనిచేసిన ఆ చెత్త రిక్షాలు మరమ్మత్తుకు వచ్చాయి. అయితే అప్పుడు అధి కారంలో ఉన్న ప్రభుత్వం ఆయా గ్రామాల సర్పంచ్‌లకు చేసిన పనులకు బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడం గమనార్హం. దీంతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు దినసరి కూలీలుగా మారరు. కొందరు మహిళ సర్పంచ్‌లు ఉపాధిహామి పనుల్లో కూలీలుగా మారారు. కొందరైతే గ్రామంలో అప్పులు చేసి పనులు చేయగా ఆత్మహత్య చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. గ్రామం లో స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసిన వారికి పదవీకాలం అయిపోయినప్పటికి బిల్లులు అందని వైనమిది. ఒక గ్రామపంచాయతీకి చెందిన నాలుగు చెత్త రిక్షాలు మరమ్మతునతకు రాగా మెకానిక్ సాప్‌కు తరలించడం జరిగింది. అది ఏడాదిన్నర క్రితం జరిగిన ఉదాంతం, జనవరి 31 నాటికి సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిపోయింది. ఆ చెతనత రిక్షాలు మరమ్మత్తుకు ఇచ్చిన చోట చెతనత కుప్పల్లో శిథిలమై పోతు న్నాయి. స్వచ్ఛభారత్ పేరా పారిశుద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన పాలకులు నిర్వా హణలో ఆలసత్వం ప్రదర్శించడం గమనార్హం. చెత్త రిక్షాల పేరిట ఎంత సొమ్ము వృధా అయ్యిందనే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్

# మల్లన్నను గెలిపించాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, మే 21, ప్రభాతవార్త*

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి హాజరై మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభు త్వంలో జరిగిన అరాచకలకు ఎప్పటికప్పుడు ప్రజలు ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీనామర్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని దానిలో భాగం గానే ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సంపేట నియోజక వర్గంలో నుండి ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్‌ద పార్టీ నాయకుడు సైనికుడిలా పనిచేస్తూ తీనామర్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓటు వేసే విధంగా సహకరించాలని అన్నారు.





# జనగామ వార్త

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలన

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**లింగాల గణపురం ప్రభాతవార్త:** లింగాల ఘనపురం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోని లైట్లు, ఫ్యాన్ల నిర్వహణను పర్యవేక్షించారు. మరుగుదొడ్లను పరిశీలించి, వాటిపై రూఫ్‌ను తులపుల మరమ్మతులను సరైన విధంగా అమర్చాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే తాగునీరు, ప్రహారీ గోడ, గేటు, తదితర మౌలిక వసతులపై ఆరా తీసి, తగిన సూచనలు చేశారు. ఈ గుర్తించిన పనులను వేగవంతం చేసి, గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కార్పొరేట్‌లో ఇంటర్ ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్,ప్రభాతవార్త:** కార్పొరేట్ కళాశాలలో ఉచిత రెండేళ్ల ఇంటర్మీడియట్ విద్యకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కార్పొరేట్ కళాశాలలో ఉచిత రెండేళ్ల ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యా ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశాలు పొందుటకు పదవ తరగతిలో 7.0 జీపీఏ ఆపైన సాధించిన బీసీ ఈ బీసీ ప్రభుత్వ పాఠశాలలో చదివిన పేద విద్యార్థులు వెబ్సైట్ ద్వారా సంబంధిత ధ్రువపత్రాలతో కుల, ఆదాయ నివాస దరఖాస్తులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఈనెల 30వ తేదీ వరకు ఉందని ప్రకటనలో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి



**పాలకుర్తి ప్రభాతవార్త:** పాలకుర్తి మండలం తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లతో పాటు స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ డిఎస్ వెంకన్న, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, జిల్లా అధికారులు సందర్శించి పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పోలింగ్ బూత్‌ను తనిఖీ చేసిన జనగామ ఆర్డీవో




**రఘునాథపల్లి ప్రభాతవార్త:** ఈనెల 27న జరిగే నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను మంగళవారం జనగామ ఆర్డీవో ఆర్.కొమురయ్య అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయనతోపాటు తహసిల్దార్ పురం యుగంధర్, ఆర్ఐ బలరాం తదితరులు ఉన్నారు.

# ఉడతా నగేష్ ఔదార్యం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణానికి చెందిన ఉడతా నగేష్ తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. అత్యవసర పరిస్థితిలో గర్భిణీ మహిళలకు, ఇతర వ్యాధిగ్రస్తులకు, రోడ్డు ప్రమాదాలకు గురైన వ్యక్తులకు చికిత్స నిమిత్తం రక్తం ఎక్కించాలని, రక్తదానం చేయండని కోరగా వెంటనే సమయానికి సంబంధం లేకుండా స్పందించి రక్తదానం చేయడం పరిపాటే. కుటుంబసభ్యులు మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా .. వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యుడు ఉడతా నగేష్ కుమార్ ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మహిళను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాత నగేష్‌ను ట్రస్ట్ నిర్వాహకుడు కొప్పుల మురళి, సున్నం లక్ష్మి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాణ్యతమైన విత్తనాలు రైతులకు అందించాలి

## ఏసీపీ నర్సయ్య

**పాలకుర్తి ప్రభాతవార్త:** పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పాలకుర్తి, దేవరుప్పల, కొడకండ్ల మండలాలకు చెందిన ఫర్టిలైజర్ షాప్ యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సిఐ మహేందర్ రెడ్డి, ఏఓ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య పాల్గొన్నారు. నాణ్యతమైన విత్తనాలను రైతులకు అందించాలని, స్టాక్ రిజిస్టర్‌ను మైంటైన్ చేయాలని, ఏవో యొక్క సూచనలు, ఆదేశాలు పాటిస్తూ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం నడుచుకోలేకపోయిన లేదా నకిలీ విత్తనాలు అమ్మినా, వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్ఐలు సాయి ప్రసన్న కుమార్, చెన్నకేశవులు, శ్రవణ్‌కుమార్‌లతో పాటు విత్తన, ఫర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుడిపై స్పందించిన హృదయాలు



**-దివ్యాంగుడు రాముకు పలువురు ఆర్థిక సహాయం**

**-అష్టకష్టాలు పడుతున్న కుటుంబానికి చేయూత**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** పుట్టినప్పటి నుంచి దివ్యాంగుడిగా బతుకుతూ మంచానికే పరిమితం అయిన నిరుపేద కుటుంబానికి చెందిన ఒక వ్యక్తికి పలువురు దాతలు స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించారు. వివరాలలోకి వెళ్ళితే దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ గోవిందాపురం గ్రామానికి చెందిన సోయం సత్యం, సావిత్రి దంపతులకు గత 15 సంవత్సరాల క్రితం రాము అనే దివ్యాంగుడు జన్మించారు. పుట్టుకతో దివ్యాంగుడితో ఉండడంతో అప్పటి నుంచి జీవచ్ఛవంలా మంచానికే పరిమితం అయ్యాడు. కన్న కుమారుడు దివ్యాంగుడిగా ఉంటూ శరీర అవయవాలు పనిచేయక కళ్లముందే బాధలు పడుతుంటే ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. అయినా కన్న ప్రేగు ప్రేమకు రాముకు అన్ని సేవలు చేస్తూ పెంచారు. ఈ క్రమంలో గత 5 సంవత్సరాల క్రితం తల్లి సావిత్రి అనారోగ్యంతో మృతిచెందగా సంవత్సరన్నర క్రితం తండ్రి సత్యం కూడా అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో రాము బాధ్యతలను, బాగోగులను సోదరి సమ్మక్క చూస్తూ వస్తుంది. సరైన ఇళ్ళు లేక కుటుంబాన్ని పోషించడానికి మంచంలోనే జీవచ్ఛవంలా ఉన్న తమ్ముడి మంచిచెడ్డలు చూసుకుంటూ సమ్మక్క అనేక బాధలు అనుభవిస్తుంది.

**-ముందుకు వచ్చిన దాతలు**

ఇదిలా ఉండగా సోమవారం గోవిందాపురం గ్రామం వద్ద కొమురంభీం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయుటకు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గోవిందాపురం గ్రామం రాగా ... దివ్యాంగుడు రాము పరిస్థితిపై ఆయన దృష్టికి టోర్నమెంట్ నిర్వహకులు తీసుకుని వెళ్ళారు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా తప్పకుండా కృషి చేస్తానని, ఆ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటానని ఎమ్మెల్యే డా.వెంకట్రావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అలాగే దివ్యాంగుడి సోదరి సమ్మక్క కష్టాలను చూసి కొంతమంది దాతలు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. పీ.సుబ్బరాజు అనే వ్యక్తి రూ.10వేలు, కాపుల నాగరాజు రూ.5వేలు, కొమరం దామోదర్‌రావు రూ.5వేలు, తెల్లం లక్ష్మీనారాయణ రూ.2వేలు, దేవరపల్లి క్రికెట్ టీం రూ.3వేలు, పెద్దబండిరేవు క్రికెట్ రూ.2వేలు, గోవిందాపురంకు చెందిన కొమరంభీం మేనేజ్‌మెంట్ సభ్యులు రూ.4వేలను మంగళవారం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. దివ్యాంగుడు సోయం రాము పరిస్థితిని ప్రత్యేక్షంగా చూసి చలించిపోయామని, మంచానికే పరిమితం అయిన ఆయనకు కష్టపడుతున్న సోదరి సమ్మక్క బాధలను చూసి పెద్ద మనస్సుతో దాతలు ముందుకు రావాలని, ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రాకేష్‌రెడ్డిని మండలికి పంపడం ద్వారా నిరుద్యోగుల గళం వినపడుద్ది

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** మే 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కోరారు.

మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతు కాదని, ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతుగా మారుతుందని, ప్రశ్నించే గొంతులు మండలిలో ఉండాలని, అందుకు ధీటైన అభ్యర్థి రాకేష్‌రెడ్డి అని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, మణుగూరు జడ్పీటీసీ పోశం నరసింహారావు, టీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి వెంకటరమణారెడ్డి, భద్రాచలం మండల నాయకులు అకోజు సునీల్‌కుమార్, దానియేల ప్రదీప్, అయినాల రామకృష్ణ, ప్రభుకుమార్, తదితరులు ఉన్నారు.

## ఏనుగుల రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నర్సంపేట, మే 21, ప్రభాతవార్త*



ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నకల ప్రచారంలో భాగంగా వరంగల్, ఖమ్మం, నల్గొండలో బిఆర్ఎస్ పార్టీ తరుపును పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్ నందు నిర్వహిసునతన్న ఎమ్మెల్సీ పట్టభనరదుల సమావేశానికి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తప్ప హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్లకుంట్ల తారకరామారావు హాజరుకానున్నారు. కావున నర్సంపేట నియోజకవర్గంలోని విద్యార్థి, ఉద్యోగ, మేధావి వర్గానికి చెందిన పట్టభద్ర ఓటర్ మహాశయలందరు తప్ప హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్, ఓడీసీఎంఎస్ చైర్మన్, పట్టణ కమిటీ బాధ్యులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

*నర్సంపేట, మే 21, ప్రభాతవార్త*




ప్రైవేటు విద్యా సంస్థల ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని చదువుల పేరుతో అధిక ఫీజులు దోచుకుంటున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ నర్సంపే డివిజన్ ప్రధాన కార్యదర్శి మారనత నాగరాజు డిమాండ్ చేశారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నర్సంపేట ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి ఇష్టానుసారంగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారన్నారు. మార్కుల శాతం రాకున్నా వచ్చినట్లు కరపత్రాలు పంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వంశీ, ఈశ్వర్, రాకేష్, బన్నీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా వీసీ పోస్టులను భర్తీ చేయాలి

*నర్సంపేట, మే 21, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీసీల పదవి నేటితో ముగుస్తుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెగ్యూలర్ వీసీలను నియమించాలని ఎలాంటి రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులతో మాత్రమే అవకాశం కల్పించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిళిచర్ల సందీప్ పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. తప్పుడు నిర్ణయాల వల్ల గత ప్రభుత్వానికి అనువుగా ఉన్న వ్యక్తులకే వీసీ పోస్టులను కట్టబెట్టి యూనివర్సిటీలను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన యూనివరినసటీల వైస్ చాన్సర్ రిజిస్ట్రార్లపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వర్షన్, శివమణి, రాకేష్, రమ, వెంకటేష్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

*నర్సంపేట, మే 21, ప్రభాతవార్త*



దేశసౌభ్రతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహానీయుడు గ్రామ స్వరాజ్య స్థాపికుడు నవ భారత నిర్మాత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. భారత ప్రధాని దివంగత స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్వర్గీయ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:**మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడంతో పాటు ఘన నివాళ్లర్పించారు. ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నేటి యువతకు 18 సంవత్సరాలు నిండిన అనంతరం ఓటు హక్కును కల్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని వారి కుటుంబం ప్రజా సేవకోసం అంకితమై దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. దేశంలోని శాస్త్ర సాంకేతిక విద్యను తీసుకొచ్చి నేటి ఐటి రంగం వరకు ఆయన కృషే అని ఆయన గుర్తు చేశారు. నేటి యువత ఆ హానుభావున్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, స్థానిక నాయకులు కొండి అశోక్, గుండాల రాజకొమురయ్య, బత్తిని మహేష్, ఎరుకలి రవీందర్, మాలోతు చందు, కన్నెబోయిన సురేష్, గాజు బిక్షపతి, పల్లకొండ రవి, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి కార్తిక్ రాజీనామా

*నల్లబెల్లి, మే 21, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మండల ంలోని నారక్కపేట గ్రామానికి చెందిన వైనాల కార్తిక్ మంగళవారం పార్టీ సభ్యత్వా నికి రాజీనామా చేసి ఆ లేఖను మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్‌కు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్తిక్ మాట్లాడుతూ తాను బిఎస్‌పి నుండి అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీలో చేరానని తనను గౌరవించిన పార్టీ జిల్లా సభ్యునిగా ఎంపిక చేసిందని అయినప్పటికి తాను రాజకీయాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంలో ఏ పార్టీలో చేరకుండా తటస్థంటా ఉంటానని పేర్కొన్నారు. ఇన్నాళ్లు తనకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వం, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## బీఆర్ఎస్‌ను బలపరచండి.. రాకేష్‌రెడ్డిని ఆశీర్వదించండి

*నల్లబెల్లి, మే 21, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిషలు పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ పార్టీని బలపర్చండి అదేవిధంగా మచ్చలేని మహానాయకుడు ఎమ్మెల్సీ అభ్యర్థి అనుముల రాకేష్‌రెడ్డిని ఆశీర్వదించండని మాజీ ఎంపిపి, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. మండలంలోని వరంగల్, నల్గొండ, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గత మూడు రోజులుగా బిఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. మంగళవారం మామిండ్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి, రుద్రగూడెం, నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు కొండాయిల్‌పల్లి గ్రామాలలో ప్రతి విద్యావంతున్ని కలుస్తూ అనుముల రాజేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను విద్యావంతుల సమస్యలను అవగాహనతో కూడిన ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తిని బలపర్చి గెలిపించాలని వారు కోరారు. వీరి వెంట పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, విద్యావంతుల వేదిక క్లస్టర్ ఇంచార్జిలు జన్ను శ్రీనివాస్‌గుప్త, నూటెంకి సూరయ్య, ఎంపిటిసి జన్ను జయరావు, నాయకులు, సాంబయ్య, శ్రీదేవి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి కుట్టు కేంద్రాలను సందర్శించిన డిఆర్‌డివో

*చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త*

మండలంలో అమీనాబాద్ జల్లి గ్రామాల్లో స్త్రీశక్తి కుట్టు కేంద్రాలను డిఆర్‌డివో కౌసల్యదేవి, అడీషనల్ డిఆర్‌డివో రేణుక కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్‌ను ఆయా మండలాల మహిళలతోనే కుట్టించాలని, మహిళలు సమిష్టిగా ఒక్కదగ్గర ఈ రకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని కుట్టడం ద్వారా పనిలో మెలకువలను అందరు నేర్చుకోవడంతో పాటు ఈ కుట్టు పనిలో మరిన్ని అవకాశాలను పొందడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడుతాయని తెలియజేశారు. రాభోయే రోజులలో అన్ని ప్రభుత్వ శాఖలు ఇతర సంస్థలతో ఈ కుట్టు కేంద్రాల ద్వారా ఒప్పందం చేసుకొని మహిళలు ప్రతి నెల అదనపు ఆదాయాన్ని పొందాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ మంజుల, వీవోఏలు అస్మా, పర్వీన్, రమ, కోమల తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను నెలాఖరులోగా ముగించాలి

## జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే21 – ప్రభాతవార్త:**
ఈనెలాఖరులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలతో కలిసి ఆయన జిల్లా వ్యవసాయ, మర్కెటింగ్, సివిల్ సప్లై, సహకార అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతు జిల్లాలో 136 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటి ద్వారా 1.33 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించి నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1.24మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించి వారి ఖాతాల్లో రూ.24కోట్లు జమ చేశామన్నారు. జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్ర మోహన్ ఐఏఎస్ మాట్లాడుతు ఈనెలాఖరులోగా మిగిలిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయాలని, ఆకాల వర్షాంలో ధాన్యం పాడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. ధాన్యంలో తేమశాతం ఉన్నప్పటికి కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం తరలింపుకు సంబంధిం



చిన వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీవో విద్యాచందన, సివిల్‌సప్లై అధికారి రుక్మిణి, వ్యవసాయ అధికారి బాబు రావు, ఆర్డీవో కిషన్‌రావు, తూనికలు కొలతల అధికారి మనోహర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, సహకారశాఖ అధికారి ఖుర్షిద్, సివిల్ సప్లై డీఎం త్రినాథ్‌బాబు, జీసీసీ డివిజినల్ మేనేజర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**– ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్**

సుజాతనగర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని సీనియర్ ఐఏఎస్, జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపకరణాలతో ధాన్యాన్ని పరిశీలించి ఆయన ధాన్యంలో 20శాతం తేమ ఉన్నట్లు నమోదవడం గమనించారు. తేమ 17% వచ్చే వరకు ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఆకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. స్థానిక శ్రీదుర్గా పారాబాయిల్డ్ రైల్‌మిల్లును సందర్శించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సీఎంఆర్ సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికరులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని వ్యకాస వినతి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
ఉపాధి పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు వారీ కూలీ రూ.600లు ఇవ్వాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని, అర్హులైన వారందరికి ఉపాధి జాబ్‌కార్డులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం సావిత్రి అధ్యక్షతన చంద్రావు భవన్ నందు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులకు నిధుల కేటాయింపు తగ్గిస్తూ కోత విధిస్తోందని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని ఆయనడిమాండ్ చేశారు. మే నెల మండుటెండలో ఉపాధి కార్మికులు పనిచేస్తున్న సరైన వేతనాలు రావడం లేదని ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూడా రూ.600లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.12వేల పథకాన్ని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్ళి జాబ్ కార్డులు లేని కూలీలకు వెంటనే జాబ్‌కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు .ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, ఉపాధి కూలీలు కొర్సా రమణ, కోలా గంగా, ఆది, శ్రీనివాస్, పోసాలు తదితరులు పాల్గొన్నారు.

# 24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



## అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలి

## ఉదయం మధ్యాహ్నం పరీక్షలు

## డిఐఈవో రవిబాబు

**ఖమ్మం విద్యావిభాగం, మే 21, ప్రభాతవార్త:**
ఈనెల 24 నుంచి జూన్ 3వరకు జరగనున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి పి.రవిబాబు సూచించారు. మంగళవారం నయాబజార్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్ల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 42 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఫస్ట్‌ఇయర్ 10352 మంది విద్యార్థులు, ద్వితియ సంవత్సరం 4632 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఈ పరీక్షలు ఉదయం 9.00గంటల నుండి మధ్యాహ్నం 12.00గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్షా కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్‌కు ఎస్కార్ట్‌తో వెళ్లాలని పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్‌లు త్రాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్షా కేంద్రాల్లో హెల్త్ అసిస్టెంట్లు ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్ష పేపర్లు, సిసికెమెరాల ముందే ఓపెన్ చేయాలని, పరీక్షా కేంద్రాలోకి ఎటువంటి సెల్‌ఫోన్లు గాని, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని తీసుకురావద్దని విద్యార్థులకు సూచించారు. హాల్ టికెట్లలో ఏదైనా సమస్య ఉంటే తగిన మార్గదర్శకం చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈసి సభ్యులు హెచ్.వెంకటేశ్వరరావు, బి.వీరభద్రరావు, చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ




సందర్భంగా దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాస్, కృష్ణార్జునరావు, ఇందుల రమేష్, మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మహిళ నాయకురాలు కేతినేని లలిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యంపై పెరిగిన భరోసా..

## పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు

## ప్రతిరోజూ సుమారు 70 మందికి ఓపీ సేవలు

## టీ హబ్ ద్వారా పూర్తిస్థాయి వైద్యపరీక్షలు

**కరకగూడెం,ప్రభాతవార్త**
ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పడ్డాయి.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుంది.నిరుపేదలకు పూర్తిస్థాయి వైద్యంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే రిపోర్ట్‌ను అందజేస్తున్నారు.టీ హబ్ పేరిట మెరుగైన వైద్య పరీక్షలు చేసి,24 గంటల్లో పూర్తిస్థాయి రోగ నిర్ధారన పరీక్షలు నిర్వహించి పేదలకు సత్వర వైద్యాన్ని అందిస్తుంది. దీంతో ప్రభుత్వ వైద్యంపై నిరుపేద ప్రజలకు భరోసా ఏర్పడిందని ప్రజలు చెబుతున్నారు.మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అనంతారం,మోతె,భట్టుపల్లి,కరకగూడెం 4 ప్రాథమిక ఉప కేంద్రాలు ఉన్నాయి,ప్రాథమిక ఉప కేంద్రాల్లో ప్రథమచికిత్స వైద్యసేవలు మాత్రమే అందుబాటులో ఉండగా,తదుపరి మెరుగైన వైద్యం కోసం కరకగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి వైద్యం అందిస్తున్నారు. కరకగూడెం ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు సుమారు 70 మంది ఔట్ పేషంట్‌లు వైద్య సేవలు పొందుతున్నట్లు స్థానిక వైద్యాధికారి తెలిపారు. ప్రతి మంగళ,గురువారం రోజులలో గర్భిణులకు అంటీనెంటల్ చెకింగ్ నిర్వహించి పూర్తిస్థాయి వైద్యాన్ని అందిస్తున్నారు.దాంతో పాటు ప్రతి నెలా 9వ తేదీన ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ అభియాన్ పథకం కింద ప్రత్యేకకార్యక్రమం ద్వారా గర్భిణులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు..

### ప్రభుత్వాస్పత్రిలోనే మెరుగైన సేవలు..

**డాక్టర్ కారం మధు,మండల వైద్యాధికారి కరకగూడెం**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4 ప్రాథమిక ఉప కేంద్రాలు ఉన్నాయి.మా సిబ్బంది ఉప కేంద్రాలలో ఉంటూ అక్కడివారికి వైద్య సేవలందిస్తున్నారు. పీహెచ్‌సీకి ప్రతిరోజు సుమారు 70 మంది పేషంట్లు వస్తుంటారు.రోగులకు పూరి_స్థాయి వైద్య పరీక్షలు నిర్వహించేం దుకు తగిన యంత్రాలు అందుబాటులో ఉన్నాయి.



మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ హబ్ ద్వారా శాంపిల్ జిల్లా కేంద్రానికి పంపి 24 గంటల్లోగా రిపోర్ట్‌ను అందజేస్తున్నాము. ప్రతి మంగళ,గురువారాల్లో ఏఎన్‌సీ ఏర్పాటు చేసి,గర్భిణులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నాం. ప్రభుత్వాసుపత్రిలో ఎంతో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## -భద్రాచలం సీఐ సంజీవరావు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::**
రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం పట్టణ సీఐ వై.సంజీవరావు మంగళవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. అమాయక గిరిజన రైతులే ధ్యేయంగా కొందరు ఫెర్టిలైజర్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలను అమ్ముతుండడంతో సరైన దిగుబడి రాక



రైతులు నష్టపోతున్నారని, అటువంటి ఫెర్టిలైజర్స్ వ్యాపారులపై జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లైసెన్స్‌లు లేకుండా దుకాణాలు నడిపినా, రికార్డులను సరైన పద్దతిలో మెయింటైన్ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులను మోసం చేయడానికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. రైతులు కూడా అనుమతులు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాజుద్దిన్**

మరిపెడ,మే21,(ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని మరిపెడ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దిన్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. తన చివరి శ్వాస వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. నాయకులు భూక్య వెంకన్న, సోమన్నగౌడ్, సురేష్‌నాయక్, వెంకటేసాయి, జోగిరెడ్డి, శ్రీనివాస్, రవి, మల్సూర్, సిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ విడుదల

బయ్యారం,మే21,(ప్రభాతవార్త



సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి కుర్సం వజ్జయ్య అలియాస్ అశోక్ మంగళవారం ఖమ్మం జైలు నుండి విడుదలైనట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. గత ఫిబ్రవరి 14వ తేదీన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామ శివారులో పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులు ఎం.సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, సింగు ఉపేందర్‌లు బెయిలు మంజూరుకు చేశారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విప్లవకారునిగా ఎదిగి 1986నుండి సాయుధ దళాల్లో సభ్యుడిగా, కమాండర్‌గా పనిచేశాడని ప్రజల సమస్యల పరిష్కారం ఆహర్నిశలు కృషిచేసినట్లు తెలిపారు. తన నిబద్ధత, పట్టుదల, అంకితభావాన్ని గుర్తించిన పార్టీ క్యాడర్ తనను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యునిగా ఎన్నుకున్నారని తెలిపారు. అశోక్ జైలు నుండి విడుదలైన సందర్భంగా పార్టీ శ్రేణులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్,మే21,(ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను జిల్లాకేంద్రంలోని రాహుల్ నగర్‌లో టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంటకనాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని శాస్త్రసాంకేతిక రంగాల్లో అత్యున్నతస్థానంలో నిలిపిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఇటీవల జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో బలరాంనాయక్ విజయం ఖాయమని కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ పోతురాజు రాజు, ఆరెంపుల విజయ, అర్బన్ బిసి సెల్ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, వద్ది నాగేష్, వెంకటేష్, విజయ్, గఫూర్, బాబు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీకి ఘననివాళులు

బయ్యారం,మే21,(ప్రభాతవార్త



నవభారత నిర్మాణం కోసం భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సాంకేతిక పరంగా విశేష సేవలందించిన దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నవశకానికి నాంది పలికిన నాయకుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజి రంగంలో ప్రపంచస్థాయిలో భారతదేశాన్ని ముందుకు నడిపించిన గొప్ప ప్రధాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్‌నాయక్, మూల మధుకర్‌రెడ్డి, ముల్కూరి వీరారెడ్డి, జులకంటి సీతారాంరెడ్డి, వేల్పుల శ్రీనివాస్, రామచంద్రపురం, భూక్య లక్ష్మి, సత్తిరెడ్డి, నిర్మలారెడ్డి, బోడ రమేష్, వెంకటపతి, నాగరాజు, వీరస్వామి, నర్సయ్య, వెంకటేశ్వర్లు, సతీస్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, గోవర్ధన్, భాస్కర్‌రెడ్డి, పృథ్వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులోకి పచ్చిరొట్ట విత్తనాలు

మహబూబాబాద్,మే21,(ప్రభాతవార్త

వానాకాలం 2024-25సంవత్సరానికి గాను రైతులకు సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులోకి తెచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి మంళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆగ్రోస్ 1, ఆగ్రోస్-2, సింగారం ఆగ్రోస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జిలుగ, జనుము, పిల్లి పెసర అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. 30కిలోల జిలుగ బస్తాకు రూ.1116, 40కిలోల జనుము బస్తాకు 1448, 20కిలోల పిల్లి పెసర బస్తాకు రూ.1054 రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పట్టాపాస్‌పుస్తకం, ఆధార్‌కార్డుతో సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని తెలిపారు.

## పాలిసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

మహబూబాబాద్,మే21,(ప్రభాతవార్త



ఈ నెల 24న జరుగనున్న పాలిసెట్ పరీక్షలకు అన్నిఏర్పాట్లు చేసినట్లు వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డి.శోభారాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదన్నారు. జిల్లాకేంద్రంలోని 6సెంటర్లలో 1609మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని విద్యార్థులు పరీక్ష హాలులోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకరాకూడదని తెలిపారు.

## కానిస్టేబుల్ ఇంట్లో దొంగల బీభత్సం

**-తులం బంగారం, 46వేల నగదు అపహరణ**

మహబూబాబాద్,మే21,(ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికుల కథనం ప్రకారం జర్నలిస్ట్ కాలనీలో ఓ ఇంట్లో రెంట్‌కు ఉంటున్న సుందర్ అనే పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో దాచుకున్న తులం బంగారం, రూ.46వేల నగదు అపహరణకు గురైనట్లు తెలిపారు. అతను ఎస్పి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుందర్ కాలనీలో మెన్‌రోడ్డులో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. రెండురోజుల క్రితం భార్య పిల్లలతో ఓ శుభకార్యానికి హైద్రాబాద్ వెళ్లాడని ఉదయం మూడుగంటల ప్రాంతంలో తాళం వేసిన ఉన్న ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు గేటు గోడదూకి ఇంటిలోకి ప్రవేశించి ఉండవచ్చని ఇంటి యజమాని తెలిపారు. విషయం పోలీసులకు తెలువడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్‌టీంతో నమూనాలు సేకరించారు. కానిస్టేబుల్ ఇంట్లోనే చోరి జరుగడంతో సామాన్యులకు రక్షణ ఎక్కడుందని ప్రజలు వాపోతున్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## చెరువులో పడి బాలుడి మృతి

బయ్యారం,మే21,(ప్రభాతవార్త



మండలకేంద్రంలోని దామెర చెరువులో ప్రమాదవశాత్తు పడి నీటిలో మునిగి అంబేద్కర్ నగర్‌కు చెందిన జినక లక్ష్మీనారాయణ-రేణుక దంపతుల కుమారుడు జినక గౌతమ్(14) మంగళవారం మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు మృతుడు జిల్లా కేంద్రంలోని బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసినట్లు తెలిపారు. రోజుమాదిరిగానే ఆటుగా వెళ్లిన విద్యార్థి ఇంటికి తిరిగి రాకపోవడంతో కాలనీ వాసులు, స్థానికులు చెరువులో వెతకగా అప్పటికే చెరువులో పడిన బాలుడు కొన ఊపిరితో ఉండవచ్చని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మృతుని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు.

## వార్త కథనానికి వివరణ ఇచ్చిన డిఈవో

మహబూబాబాద్,మే21,(ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్‌లోని విద్యాశాఖ కార్యాలయ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పార్వతిని కులం పేరుతో దూషించారనే కథనానికి మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017నుండి ఔట్‌సోర్సింగ్ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న పార్వతి విధులకు సరిగా హాజరు కాదని తరుచూగా సెలవులు పెడుతుందని, హాజరుపట్టికలో సంతకాలను దిద్దుతుందని మిగతా కార్యాలయ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడం గోడవలు పెట్టుకోవడం చేస్తుందని తెలిపారు. గతంలో రెండు సార్లు వేరే పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించగా అక్కడ కూడా వివాదాలు సృష్టించడంతో అక్కడి హెడ్‌మాస్టర్ తిరిగి వెనక్కి పంపించడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయాల్లో రెండుసార్లు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని ఆమెలో మార్పు రాకపోవడంతో ఆమెను రెన్యూవల్ చేయలేదని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సికి వేరే అటెండర్‌ను పంపమని రాస్తున్నట్లు తెలిపారు.

## పార్వతికి మద్దతు తెలిపిన సేవాలాల్‌సేన

మహబూబాబాద్,మే21,(ప్రభాతవార్త



కులం పేరుతో దూషించారంటూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ధర్మసోత్ పార్వతి చేపట్టిన నిరసనకు మంగళవారంర సేవాలాల్‌సేన, నవతెలంగాణ సంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్‌సేన రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకన్ననాయక్ మాట్లాడుతూ 2017నుండి ఔట్‌సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న పార్వతిపై కులం పేరుతో దూషించిన జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోని పార్వతికి న్యాయం చేయాలన్నారు. లేనియెడల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నందులాల్‌నాయక్, రాంబాబునాయక్, బోడ బాలాజీనాయక్, బాధావత్ సురేష్‌నాయక్, మాలోతు కిషన్‌నాయక్, ఆంగోతు చందులాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

కాటారం, మే 21, (ప్రభాతవార్త

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన బుర్రి వెంకటేషం(64)అనే గీతా కార్మికుడు తాటిచెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ వెంకటేషంను మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. గాయాలపాలైన వెంకటేషంకు కుమారులు ఉన్నట్లు తెలిపారు. గాయాలపాలైన గీతా కార్మికునికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

# రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, మే 21, ప్రభాతవార్త

మోసపూరిత మాటాలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వడ్లకు బోనస్ ఇస్తానని మరోసారి రైతులను మోసం చేశారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతైన వడ్లు పండించుకోండి 500 రూపాయిలు బోనస్ ఇచ్చి కొనే బాధ్యత నాది అని గత నెలరోజుల క్రితం నిజామబాద్ సభలో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ మీటింగ్ తర్వాత సన్న వడ్లు పండించిన వారికి మాత్రమే రూపాయిలు 500 బోనస్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటణతో రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో 90 శాతం మంది రైతులు దొడ్డ వడ్లు మాత్రమే సాగు చేస్తారని కేవలం 10 శాతం మంది రైతులు వారి కుటుంబ అవసరాల కోసం సన్న వడ్లు పండిస్తారని అన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణలో అధిక శాతం దొడ్డ వడ్లు మాత్రమే పండుతాయని వాటికి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేడు అధికారంలోకి రాగానే సన్న వడ్లకు మాత్రమే మద్దతు ధర ఇస్తామనడం వారి బోగస్ మాటలకు నిదర్శనమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా కాలేశ్వరం ప్రాజెక్టు మీద పెద్ద ఎత్తున అసత్య ప్రచారాలతో అధికారంలోకి రాగానే నిపుణుల పర్యవేక్షణలో రిపేరు చేస్తున్నామని ఇప్పుడు అనడం వారి మోసపూరిత మాటలకు ఉదాహరణ అని అన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, నియోజక వర్గ పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 23 గురువారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు డివిజన్ కేంద్రంలోని పీఎస్ఆర్ పాఠశాల ఆవరణలో జరిగే పట్టభద్రుల సన్నాహక సమావేశ సభను నియోజకవర్గంలోని పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పొనుగోటి సోమేశ్వర్ రావు, అర్బన్ పార్టీ అధ్యక్షులు హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, నాయకులు కర్నె నాగరాజు, కుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎన్నమనేని శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి ఘన నివాళ్ళు



నెల్లికుదురు, మే 21, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సంద సీతయ్య మంగళవారం ఆకాల మృతిచెందిన విషయం విధితమే. కాగ డీలర్ మృతదేహాన్ని స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు సందర్శించి, పూల మాలలు వేసి ఘననివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బానోతు రాజేష్‌తోపాటు పలువురు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణను చూసి ఓర్వలేకనే ఆరోపనలు : కాంగ్రెస్

### ఇసుక దందాను ప్రోత్సహించింది బిఆర్ఎస్సే

నెల్లికుదురు, మే 21, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీనుండి నాయకులు చేరుతున్న పరిస్థితులను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆరోపనలు చేస్తూ అవాక్కులు, చవాక్కులు మాట్లాడుతున్నారని ఇది మంచి పద్దతి కాదనీ స్థానిక వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, ఎంపిటీసి సంఘం రాష్ట్రపోరం ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ హితవు పలికారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెద్దు, అమలు చేస్తున్న సంక్షేమపథకాలను చూసి వివిద పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు స్వచ్చందగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు, కానీ బిఆర్ఎస్ పార్టీకి చెందన వారు ఆరోపించినట్లు ఇసుక దందా కోసమే పార్టీలో చేరుతున్నారనడం అవివేకం అన్నారు. అసలు ఇసుక దందాను ప్రోత్సహించింది మీ బిఆర్ఎస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీయే కదా ! మీపార్టీకి చెందిన నాయకుల దందాలను భరించలేకనే కదా ప్రజలు తిరస్కరించింది అప్పుడే మర్చిపోయారా, పంచాయతీలు, పైరవీలు చేసింది, నిన్న ప్రెస్‌మీట్లో మాట్లాడిన మీరు కాదా. . ! అని చమత్కరించారు. ఇప్పటికైనా నిజాన్ని గ్రహించి లేనిపోని అనవసరపు మాటలు మాట్లాడటం మానుకోవాలన్నారు. మరోసారి ఈలాంటి నోటికొచ్చిన మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందారి మల్లయ్య, పెరుమాండ్ల మల్లయ్య, గోగుల అశోక్, సతీష్, శ్రీనివాస్, రాజు, ఉపేందర్, దాసరి ప్రకాష్, బొల్లు లింగమూర్తితోపాటు పలువురు పలువురు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు గొర్ల పథకం డబ్బులు చెల్లించాలి



నెల్లికుదురు, మే 21, ప్రభాతవార్త

గతంలో ప్రభత్వం ప్రవేశపెట్టిన గొర్ల పంపిణీ పథకంలో తాము డిడిలు చెల్లించామని, మాకు గొర్లు రానందున తక్షనమే డిడి డబ్బులు తిరిగి చెల్లించాలని మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన శ్రీకృష్ణ యాదవసంఘం అధ్యక్షులు బొల్లు మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో సంఘం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... డిడిలు చెల్లించి ఇబ్బందులకు గురౌతున్నందున లబ్దిదారులకు డబ్బులు చెల్లించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# గణనీయంగా మత్స్యరంగం అభివృద్ధి



రాష్ట్ర మత్స్యశాఖ కమీషనర్ బి. గోపి

తొర్రూరు, మే 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో మత్స్యరంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మత్స్యశాఖ కమిషనర్ బి. గోపి తెలిపారు. మంగళవారం మండలంలోని వెలికట్ట శివారు మిషన్ భగీరథ గెస్ట్ హౌస్‌లో కమిషనర్‌ను మత్స్య పారిశ్రామిక సహకారం సంఘాల జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల చెరువులపై దళారుల పెత్తనాన్ని నిర్మూలించి మత్స్యకారులకే పూర్తి హక్కులు కల్పించామని భవిష్యతుల్లో ఇతర రాష్ట్రాలు, దేశాలకు చేపలను ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుతుందని దీమ వ్యక్తం చేశారు. మహిళా మత్స్యకారులకు చేపల వంటకాలపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ ద్వార మత్స్య సొసైటీల్లో 45 వేల మందికి పైగా సభ్యత్వం అందజేసినట్లు తెలిపారు. రూ. 1000 కోట్లతో మత్స్యకారులకు వలలు, రూ. 10 లక్షల విలువైన 150 వాహానాలను 60 శాతం సబ్సిడీపై అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు లక్షల టన్నుల చేపల ఉత్పత్తి ఉన్నదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 3. 50 లక్షల మంది సభ్యులతో 5 వేల మత్స్య సొసైటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్దంతి

నెల్లికుదురు, మే 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనివాళ్ళర్పించారు. అనంతరం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, ఎంపిటీసి సంఘం రాష్ట్రపోరం ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ మాట్లాడుతూ. . . . . తల్లి మరణంతో కేవలం 40సంవత్సరాల చిన్న వయస్సులో భారత ప్రధానమంత్రిగా విధులు నిర్వర్తిస్తూ, శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు (ఎల్‌టిటిఈ) చేసిన మానవ బాంబుదాడిలో దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయుడు రాజీవ్‌గాంధీ అన్నారు. ప్రతి సంవత్సరం మే 21 రాజీవ్‌గాంధీ వర్ధంతి జరుపుకోవడంతోపాటు ఈ రోజున జాతీయ తీవ్రవాద వ్యతిరేఖ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందారి మల్లయ్య, పెరుమాండ్ల మల్లయ్య, వెన్నం క్రాంతి, గోగుల అశోక్, గంగిడి ఎల్లారెడ్డి, సతీష్, శ్రీనివాస్, రాజు, ఉపేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

తొర్రూరు, మే 21, ప్రభాతవార్త



ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్‌కు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రమేష్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేరికకు మంగళవారం మండలంలోని అమ్మాపురం, గుర్తూరు, చీకటాయపాలె ం, నాంచారి మడూర్ గ్రామాల్లో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ కళాశాలలో అందుతున్న విద్యా సౌకర్యాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో అనుభవం గల అధ్యాపకులతో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం అందుతుందన్నారు. అన్ని గ్రూపుల్లో ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తమమైన విద్య అందుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉప్పలయ్య, సువర్ణ, నర్సయ్య, మల్లయ్య, శివరామకృష్ణ, ఆలీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళల చేతికి స్కూల్ యూనిఫామ్స్

**పొదుపు మహిళల చేతికి స్కూల్ యూనిఫామ్స్ భాధ్యత**

**మండలంలో 5 స్టిచ్చింగ్ కేంద్రాల ఏర్పాటు**

**మొదటి విడతలో 6322 మీటర్ల క్లాత్ సరఫరా**

**86 పాఠశాలలు-3139 మంది విద్యార్థులు**



*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేసే భాధ్యతను ఈ సారి ప్రభుత్వం మహిళా పొదుపు సంఘాలకు అప్పగించింది. పొదుపు సంఘాలకు చెందిన మహిళల్లో కుట్టు మిషన్ పని అనుభవం ఉన్న వారిని ఎంపిక చేసి యూనిఫామ్స్‌ను కుట్టే భాధ్యతను వారికి అప్పగించేందుకు ఐకెపి అధికారులు ఏర్పాట్లు చేసారు. ఈమేరకు విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఐకెపికి క్లాత్ పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో మంగళవారం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 39 గ్రామపంచాయతీల పరిధిలో 78 మండల పరిషత్, గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు ఒక కస్తూర్బా గురుకుల విద్యాలయానికి కూడా ఎమ్మార్సీ ద్వారానే యూనిఫాం క్లాత్ అందజేస్తున్నారు. ఈ పాఠశాలల్లో మొత్తం 3139 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా వీరికి మొదటి విడతగా ఒక్కో జత యూనిఫాం కొరకు 6322 మీటర్ల యూనిఫాం క్లాత్‌ను ఎమ్మార్సీకి సరఫరా చేసారు. ఇందులో 1618 మంది బాలురు, 1521 మంది బాలికలు ఉన్నారు. పాఠశాలల వారీగా చూస్తే 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు 4351 మీటర్లు, హైస్కూల్స్‌కు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులకు 1108 మీటర్లు, కస్తూర్బా విద్యాలయానికి చెందిన స్కూల్, కళాశాల విద్యార్థినులకు 863 మీటర్ల క్లాత్ మొదటి విడతగా సరఫరా చేసారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి ఆయా పాఠశాలలకు యూనిఫామ్స్ అందజేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్‌కు సంబంధించి గత విద్యా సంవత్సరం వరకు ప్రైవేటు టైలర్లకు అప్పగించగా ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికింది. పొదుపు సంఘాల మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో యూనిఫామ్స్ స్టిచ్చింగ్ భాధ్యతను వారికి అప్పగించింది.

మండలంలో 5 స్టిచ్చింగ్ కేంద్రాల ఏర్పాటు....

స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేసేందుకు మండలంలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఐకెపి ఎపిఎం రవీందర్ తెలిపారు. మండలంలోని కొల్లాపురం, మచ్చర్ల, సీతానాగారం, గూడూరు గ్రామాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయగా కుట్టు మిషన్ పనిలో అనుభవం ఉన్న 125 మంది పొదుపు మహిళలను గుర్తించినట్లు ఎపిఎం తెలిపారు. ఎమ్మార్సీ నుండి మంగళవారం యూనిఫాం క్లాత్ పంపిణీ ప్రారంభించగా మొదటి రోజు 17 పాఠశాలలకు సంబంధించి క్లాత్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో క్లాత్ తీసుకొని స్టిచ్చింగ్ కేంద్రాలకు అందజేయడం జరుగుతుందని, జూన్ మొదటి వారం కల్లా యూనిఫామ్స్ తయారు చేసి ఆయా పాఠశాలలకు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఒక జత యూనిఫాం కుడితే రూ.50 చొప్పున ప్రభుత్వం అందజేయనుందని ఎపిఎం తెలిపారు.

# పరమపదోత్సవంతో అధ్యయనోత్సవాల ముగింపు

**లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ శోభ**

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*



గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శోభ కొనసాగుతోంది. పట్టణ వ్యాప్తంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 19 నుండి ప్రారంభం కాగా మొదటి మూడు రోజుల పాటు నిర్వహించిన అధ్యయనోత్సవాలు మంగళవారం రాత్రితో ముగించారు. మూడు రోజుల పాటు దివ్య ప్రబంధ పారాయణంతో పాటు అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యయనోత్సవాలు ముగింపు సందర్భంగా స్వామి వారికి గరుడ సేవ నిర్వహించారు. గరుడ వాహనంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాలను వేంచేపు చేసి పట్టణంలో ఊరేగించారు. భక్తులు ఇంటింటికి మంగళహారతులు పట్టి స్వామి వారిని దర్శించుకున్నారు. సేవ నిర్వహణ తర్వాత ఆలయంలో పరమపదోత్సవ వేడుక నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచారి, ఆలయ అర్చకుడు ఆరుట్ల వేణుగోపాలచారి, ప్రత్యేక అర్చక బృందం బుర్రడ్డ నర్సింహాచారి, టయ్యాల నర్సింహాచారిలు ప్రబంధ పరాయణం చేయడంతో పాటు ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. ఇదిలా ఉండగా ఈనెల 22 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బుధవారం ఉదయం సేవాకాలం, సూత్తుందాది శాత్తుమురై వేడుక నిర్వహించి అదేరోజు సాయంత్రం బ్రహ్మోత్సవ వేడుకకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా శ్రీ విష్వక్సేన నారాధనము, స్వస్తి పుణ్యాహవచనం, పుట్ట బంగారం సేకరణ, అంకురార్పణము, హోమం, అగ్నిప్రతిష్ట, బలిహరణ వేడుక నిర్వహించిన తర్వాత ఆలయ ప్రాంగణం లోని ధ్వజస్తంభం వద్ద ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఆ తర్వాత స్వామి వారి పల్లకి వాహన సేవ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని తరలించాలని ఆర్చకస్వాములు విజ్ఞప్తి చేసారు. అధ్యయనోత్సవాల ముగింపు కార్యక్రమాలలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సేవాసమితి సభ్యులు, హనుమాన్ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడుతున్న అటవీ అధికారులు

*కేసముద్రం, మే 21, ప్రభాతవార్త*

కేసముద్రం, మహబూబాబాద్, గూడూరు సరిహద్దు గ్రామాలలో దుక్కులు దున్నుకుంటున్న రైతులను అటవీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ఆరోపించారు. కేసముద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టా భూములు ఉన్న రైతులను కూడా వ్యవసాయ పనులు చేసుకోకుండా అడ్డుకుంటున్నారని, అవన్నీ అటవీ భూములంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయబావుల మరమ్మతుల పనులను కూడా అడ్డుకుంటు ఇబ్బంది పెడుతున్నారన్నారు. బ్యాంకు రుణాలతో పాటు రైతుబంధు కూడా పొందుతున్న రైతుల భూములు కూడా అటవీ భూములే అంటున్నారన్నారు. ఇది సరైంది కాదని, వెంటనే అటవీ అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేసారు. వర్షాకాలంలో రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలని, నకిలి విత్తనాలు విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని విజ్ఞప్తి చేసారు. పంట రుణాల మాఫీని వెంటనే వర్తింపజేసి కొత్త రుణాలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, కందాలరంగయ్య, జంపాల రాంప్రసాద్, రవి, మల్లయ్య పాల్గొన్నారు.



## గూడూరులో మాజీ ప్రధాని రాజీవ్ వర్ధంతి

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*



దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈమేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానిగా భారతదేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, వాంకుడోతు కొమ్మాలు, అరెం వీరస్వామి, రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీనివాస్, సయ్యద్, పూజారి శంకర్, గంగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాం క్లాత్ పంపిణీని పరిశీలించిన డిఇఓ

*కేసముద్రం, మే 21, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ కొరకు కేసముద్రంలో మంగళవారం చేపట్టిన క్లాత్ పంపిణి కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి రామారావు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2436 మంది విద్యార్థులకు తొలి విడతగా ఎమ్మార్సీ కార్యాలయం నుండి మంగళవారం యూనిఫాం క్లాత్‌ను టైలర్లకు అందజేసారు. ఈ సందర్భంగా డిఇఓ క్లాత్ పంపిణీ వివరాలను కోఆర్డినేటర్ షేక్ ఖాదర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేసముద్రంలోని యూనిఫాం స్టిచ్చింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డిఇఓ టైలర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. జూన్ 5లోగా యూనిఫామ్స్ పాఠశాలలకు అందివ్వాలని కోరారు. డిఇఓ వెంట డాక్టర్ వి సుధాకర్, ఐకెపి సిసి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన దాసరి వెంకట్రాములు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మండల ఉపసర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు వల్లెపు నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి బియ్యంతో పాటు కొంత ఆర్థికసాయమందించారు. నాగరాజు వెంట సంజీవ, రంగయ్య, శేఖర్, ప్రేమ్‌కుమార్, అజిత్ పాల్గొన్నారు

## జాతీయ ఉపకారవేతనానికి ఎంపికైన విద్యార్థినులు

*కేసముద్రం, మే 21, రపభాతవార్త*

జాతీయ విద్యా స్కాలర్‌షిప్స్‌కు (ఎన్‌ఎంఎంఎస్) స్టేషన్ కేసముద్రం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఉపకారవేతనాల మంజూరు ఎంపిక కొరకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను ప్రదర్శించిన 8వ తరగతి విద్యార్థినులు జుజ్జురి యూన్సీ, ఎండి నఫియాలు స్కాలర్‌షిప్స్‌కు ఎంపికయ్యారని హెచ్ఎం బి రాజు తెలిపారు. వీరికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేసే వరకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున జాతీయ ఉపకార వేతనం అందుతుందని తెలిపారు. స్కాలర్‌షిప్స్‌కు ఎంపికైన విద్యార్థినులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.





# వైద్యసిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

### -ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్,మే21,ప్రభాతవార్త*



జిల్లా వైద్యఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం పట్టణ ఆరోగ్యకేంద్ర పరిధిలోని అంబేద్కర్ నగర్‌లోని ఆయుష్మాన్ మందిరంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో సిజేరియన్ కాన్పులు ఎక్కువగా అవుతున్నట్లు గుర్తించామని వాటిని తగ్గించుటకై ఆరోగ్య సిబ్బంది కృషిచేయాలన్నారు. గర్భిణీస్త్రీలకు, వారి బందువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలన్నారు. అంబేద్కర్ నగర కాలనీ వాసులు కేంద్రానికి సరైన భవనం లేదని ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారని ఉపకేంద్ర భవనం నిర్మిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలుపగా స్పంది ంచిన డియంహెచ్‌వో ఇట్టి విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉపకేంద్ర భవనానికి స్థలం కేటాయించే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. కాలనీ వాసులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఆశా నోడల్ పర్సన్‌లతో సమీక్ష నిర్వ హించి జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో అగ్రభాగాన ఉంచాలని, మాతృ మరణాలు, శిశుమరణాలు జరుగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భస్రావాలపై నిఘా ఉంచాలని సాధారణ ప్రసవాలను ప్రోత్స హించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి బిందుశ్రీ, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, డిపిహెచ్‌ఎన్‌ఓ మంగమ్మ, ఎన్‌హెచ్‌ఎం డిపిఎంఓ రుక్కుద్దిన్, ఆశా నోడల్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కొరకు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

*మహబూబాబాద్,మే21,ప్రభాతవార్త*



త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్‌తో కలసి పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసివింగ్ సెంటర్‌లను, గదులు, వసతులను పరిశీలించినట్లు తెలిపారు. స్ట్రాంగ్‌రూంలు, కౌంటింగ్ హాళ్ల వద్ద సిసికెమెరాల ఏర్పాటు, త్రాగునీరు, విద్యుత్ అన్ని పక్కగా పనిచేస్తున్నాయా లేదా అని నిర్ధారణ చేసుకోవాలన్నారు. కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది, రాకపోకలకు సూచిక బోర్డు, పాత్రికేయుల కొరకు మీడియా సెంటర్ తదితర సదుపాయాలు కల్పించా లన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్‌రూంల వద్ద సీసీకెమెరాల నిఘాలో పర్యవేక్షణ, స్ట్రాంగ్ రూమ్ ద్వారా సీల్, తాళాలను పరిశీలించాలన్నారు. 24గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, డిఎస్పి తిరుపతిరావు, ఆర్డివో అలివేలు, డిప్యూటి సీఈవో నర్మద, డిఏఓ హరిప్రసాద్, సిఐ దేవేందర్, ఆర్.ఐ కృష్ణప్రసాద్, డిప్యూటి తహాశీల్దారు సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

మొదటి పేజి తరువాయి :

మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు మే 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, జూన్ 5వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని ఆమె తెలిపారు. పట్టభద్రుల ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపడం జరుగుతుందని, మొత్తం బాక్స్ ఖాళీగా ఉండాలని అన్నారు. ఆ సమయంలో వీడియో గ్రఫీ తీసి తదుపరి పోలింగ్ బాక్సుని క్లోజ్ చేసి సీల్ చేయాలని, తర్వాత పోలింగ్ ను ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు కులం మతం ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని ఓటర్లను ప్రలోభాలకు బెది రింపులకు గురి చేయడం తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చ రించారు. ములుగు జిల్లా పరిధిలో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 10,299 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు 6,587 మంది ఉండగా, మహిళా ఓటర్లు 3,712 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని కలెక్టర్ తెలిపారు. పట్టభద్రుల ఉప ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బందికి ఓటు హక్కు వినియోగానికి ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఈ నెల 22వ తేదీన ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 22 వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగానికి సమయం కేటా యించామని ఆమె అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో 26 వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

### ఘనంగా రాజీవ్ గాంధీ

# వర్ధంతి వేడుకలు

*హసన్ పర్తి ప్రభాతవార్త:*

భారతదేశ మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ అభివృద్ధికి ఒక దిశ చూపించిన విజన్ ఉన్న నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. భారత దేశంలో సాంకేతిక విప్లవం ఇంత వేగంగా విస్తరించడానికి రాజీవ్ గాంధీ చేసిన ప్రణాళికలేనని ఆయన గుర్తు చేశాడు. నేటితరం యువత రాజీవ్ గాందీ చేసిన దేశ అభివృద్ధి ప్రణాళికలను గుర్తు చేసుకుని దేశ అభివృద్ధిని అంచనా వేయాలని, అందుకు అవ సరమైన జ్ఞానాన్ని సమకూ ర్చుకో వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ బండా రత్నాకర్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి, చంటి రెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు రామంచ దయాకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# క్షతగాత్రునికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -గాంధీ ఆసుపత్రి వైద్యులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు

### -రక్తదానం చేసిన మందల రాహుల్, రాము

*మల్హార్‌రావు, మే 21, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నతుండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు సుదమల్ల వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తన వ్యక్తిగత సహాయకుడైన మహేందర్ ను ఆసుపత్రికి పంపి వెంకటేష్ కు మెరుగైన వైద్యం అందించాలని గాంధీ సూపరింటెండెంట్ తో చెప్పడం జరిగిందని దానికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. ఇది ఇలా ఉండగా ఆపరేషన్ చేసేందుకు రక్తం అవసరం అని వైద్యులు సూచించగా కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మందల రాహుల్ మరియు రాము ముందుకు వచ్చి రక్తదానం చేశారు.

# పట్టుకోసం పట్టభద్రుల అభ్యర్థులు

### -మరి నిరుద్యోగులకు భరోసా ఏదీ?

*పరకాల- ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ జాతక చక్రం మారింది. దాంతో లోక్‌సభ ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాన పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేపట్టాయి. ఈ క్రమంలోనే ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగనుంది. ఈ నేపథ్యంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పరిధిలోని పట్టభనరదులు ఎన్ను కోవాల్సిన ఎమ్మెల్సీ అభ్యర్థి భవితవ్యంపై ప్రధాన పార్టీలు పాచికలు కదుపుతున్నారు. పరకాల సెగ్మెంట్ పరిధిలో ఇప్పటికే ఒక ప్రధాన పార్టీ కొకొండ గుట్టలో పట్టభద్రులకు విందు ఏరానపటు చేయడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఆయా ప్రధాన పార్టీల గ్రామీణ, పట్టణ స్థాయి నాయ కులు పట్టభనరదులైన ఓటర్ల ఆచూకి తీసుకుంటూ తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కంటే కూడా ప్రస్తుతం జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి ష్టాత్మకం కానున్నాయి. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా మూడు ప్రధాన పార్టీల మధ్యనే పోటి అనివార్యం కానుంది. కాగా కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బిజెపి నుంచి ప్రేమేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నుంచి రాకేష్‌రెడ్డి బరిలో నిలిచారు. కాగా ఆయా పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికలు సవాల్‌గా మారే అవ కాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కాంనరగెస్ వంద రోజుల పాలనలో ఆరు గ్యారంటీలు కేవలం సంతకాలకే పరిమితమై పోయాయి. వంద రోజుల పాలన అనంతరం హామీలు అమలు ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో అవి అమ లుకు శ్రీకారం చుట్టుకోలేదు. కోడు ముగిసిన అనంతరం ఆయన హా మీలు అమలయ్యేనా అని ప్రతిపక్షాలు మరోవైపు గగ్గోలు పెడుతుండడం గమనార్హం.

# గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలను పెంపొందించాలి

### -డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మధూసూదన్

*మహముత్తారం, మే 21, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వూద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధూసూదన్ అన్నారు. మంగళవారం మహముత్తారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసిన అనంతరం కార్యక్రమాలపై క్షుణ్ణంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్, స్థానిక వైద్యులు సందీప్, సిహెచ్‌ఓ విద్యాసాగర్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

